ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72124

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం మీ రు 4-00
కంట్రాక్టు 260 సెం మీ 12 నెలలకు 3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు 5-00
కంపెనీ అర్థశోధనాసాలు సెం మీ రు 4-00
ప్యానల్స్ క్యాబినెట్ రు 30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు రు 25/-
(సర్ చార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

112881

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పోస్టు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-50	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు - సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం ప్ర)

సంపుటి : 13 సంచిక 257 • సికిందరాబాద్ 11—7—1973 బుధవారం • 6 పేజీలు : 14 పైసలు

24వ తేదీన ఢిల్లీలో భారత పాక్ అధికారుల స్థాయి చర్చలు ఏర్పాటుకు సూచన

పాకిస్తాన్ సెనేట్‌లో పీపుల్స్ పార్టీకి పూర్తి మెజారిటీ

న్యూఢిల్లీ, జూలై 10 (యు. ఎన్. ఐ)

పాకిస్తాన్‌లో ఏర్పాటుకావున్న పార్లమెంటు ఎగువ సభ అయిన సెనేట్‌లో అధికార పక్షమైన పీపుల్స్‌పార్టీ మొత్తం 45 స్థానాలలో 28 స్థానాలు గెల్చుకొని తిరుగులేని మెజారిటీ సంపాదించింది.

రాష్ట్ర వ్యవహారాలపై 13న పార్లమెంటు సలహా సంఘం చర్చ

న్యూఢిల్లీ జూలై 10 (యు ఎన్ ఐ)

ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారాలపై కుటకలరంబాడు ఇక్కడ జరగనున్న పార్లమెంటరీ సలహా సంఘ తొలి సమావేశంలో రాయలసీమకు ప్రత్యేక ప్రణాళిక బోర్డు ఏర్పాటు విషయం కూడా చర్చకు వస్తుంది

రాష్ట్రానికి సంబంధించి వాలుగవ ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష జరపడం ముసాయిదాపై చర్చ కూడా పరిశీలనాంశాలలో ఉన్నారు.

ఆ సంఘ పరిశీలనకు వచ్చే శాసన పరంగా ప్రధానమైన అంశమలా పబ్లిక్ వర్క్స్ శాఖకు జరగబోయేది తెలియుంది

ఆహార పరిస్థితి, జీవితావసర వసువుల ధరలు, భూసంస్కరణల అమలు సమీక్షలు, ఉక్కు కొరత ఏర్పడిన స్థితిలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పరిస్థితి, శాంతి భద్రతల పరిస్థితి, షెడ్యూల్ కులాలు, తగల సంక్షేమం మొదలైనవి కూడా చర్చకు వస్తాయి

హోమ్ మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

అజీజ్ అహమద్ లేఖకు స్వరణ్ సింగ్ జవాబు

బంగ్లాదేశ్‌తో సంప్రదించే సదుపాయం ఆవశ్యకమని వివరణ

న్యూఢిల్లీ జూలై 10 (పి టి ఐ)

భారత-పాకిస్తాన్ల మధ్య అధికారుల స్థాయి చర్చలు ఈ నెల 24వ తేదీన ఢిల్లీలో ఏర్పాటుచేయవచ్చునని భారతదేశం నేటిరాత్రి పాకిస్తాన్‌కు సూచించినట్టు తెలిసినది.

ఢాకా పత్యేక దూత పి ఎన్ హక్సర్ ఢాకాలో బంగ్లాదేశ్ నాయకులతో చర్చలు జరిపి తిరిగి వచ్చిన కొన్ని గంటలలోనే వివరాలు నివేదించిన స్వరణ్ సింగ్ లేఖను పాకిస్తాన్‌కు పంపారు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అజీజ్ అహ్మద్ మన దేశంలోని ముగురిలో ఈ నెల 28 వ తేదీన చర్చలు జరుపాలని సూచిస్తూ వ్రాసిన లేఖకు సమాధానంగా భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఈ లేఖ వ్రాసారు

రోమ్ మీదుగా అమెరికాకు, భుట్టో, అజీజ్ అహ్మద్‌లు రేపు 12వ తేదీన బయల్దేరనున్నారు కాబట్టి అంతకుముందే వారికి అందజేయడానికి ఈలేఖను హడావుడిగా ఇస్లామాబాద్‌కు పంపుతున్నారు

ఎప్పటికప్పుడు బంగ్లాదేశ్‌ను సంప్రదిస్తూ ముందుకు పోగలవికి వీలుగా, పాలిపక్షము సౌలభ్యము దృష్ట్యా ఈ చర్చలు ఢిల్లీలో ఏర్పాటుచేసే సముచితంగా ఉంటుందని భారతదేశం వివరించినట్టు తెలిసినది

అయితే తమ దేశంలోనే చర్చలు జరగాలని పాకిస్తాన్ ప్రభుత్వం పట్టుదల చూపితే భారతదేశం వ్యతిరేకింపబోదని శ్రీ హక్సర్ ఇదివరకే పత్రికావారు

కరాచీలోగానీ ఇస్లామాబాద్‌లోగానీ చర్చలు జరుపవచ్చునని పాకిస్తాన్ సూచించింది

అనవసర జాప్యం

శ్రీ హక్సర్ ఢాకానుండి నేడు ఇక్కడికి వచ్చిన తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ భారత-బంగ్లాదేశ్ సహృదయతతో చేసిన సూచనకు సమాధానమివ్వకుండా పాకిస్తాన్ ఆప్యం చేసి యుండక పోతే పాకిస్తానీలో చిక్కుపడిపోయిన దురదృష్టవంతులైన బెంగాలీలు బెంగాలీలో ఉన్న పాకిస్తానీలు పాకిస్తాన్ యుద్ధఖైదీలు ఏనాడో తమ కుటుంబాలను కలుసుకొని యుండేవారని అన్నారు భారత-బంగ్లాదేశ్ ప్రతిపాదనకు ఇప్పటికైనా పాకిస్తాన్ సమ్మతించిందనీ భారతదేశం ముందుముందేయే సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు

ఇందిరాగాంధి భుట్టోల మధ్య మరో శిఖరాగ్ర సమావేశం గురించి ఇప్పుడే మాట్లాడడానికి వీలులేదని శిఖరాగ్ర సమావేశం జరగాలంటే ముందు చాలా పకడ్బందీగా సన్నాహాలు జరగవలసి ఉంటుందనీ ఢిల్లీలో అధికార పత్రినిధి ఒకరు అన్నారు

ఇప్పుడు భారత-పాకిస్తాన్ అధికారుల మధ్య జరగనున్న చర్చలు భారత-బంగ్లాదేశ్ సంయుక్త పకటన ఆధారంగా జరుగుతాయని ఆయన చెప్పారు

ఈ చర్చల వలన పరిమితమైనవనీ, ఈ చర్చలు మరింత ఉన్నత స్థాయి సమావేశానికి బహుశా మరో శిఖరాగ్ర సమావేశానికి పాతపడిక కాగలవనీ భుట్టో ఇదివల ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు

చర్చల విషయంలో భారతదేశం వెనకటిలో ఎట్టి మార్పు లేదనీ చర్చనీయాంశాలు పాక్ యుద్ధఖైదీలు, పాకిస్తాన్‌లో చిక్కుపడిన బెంగాలీలు, బంగ్లాదేశ్‌లో ఉన్న పాకిస్తానీలు మార్చి వరకే పరిమితంగా ఉంటాయనీ ఢిల్లీలో అధికార వర్గాలు స్పష్టం చేసారు

జాతి శేయస్సుకు ప్రయోజనకరమని భావించినప్పుడు బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ పాకిస్తాన్ పార్లమెంటు ఆమోదించినతీర్మానం పెర్త్‌లోని అధికారవర్గాలు వ్యాఖ్యాని చలేదు

అయితేఈతీర్మానంలో కొతవిషయమేదీ లేదని బంగ్లాదేశ్ గుర్తింపు సంభవమనే విషయం సూచన మాత్రంగా నయినా ఈ తీర్మానంలో ఎక్కడాలేదనీ పరిశీలకులు వ్యాఖ్యానించారు

అణ్వస్త్ర పరీక్ష నిర్వహణకు ఫ్రాన్స్ సన్నాహాలు

పారిస్ జూలై 10 (ఎ పి)

పసిఫిక్ మహాసముద్రంలో తాము అణ్వస్త్రపరీక్ష జరపనున్న ప్రాంతంలో ఏ విమానము, నౌక ఉండరాదని ఫ్రాన్స్ నిన్న తుదిహెచ్చరిక చేసింది

అణ్వస్త్రపరీక్షపట్ల రసన పకటించడానికి ఆ ప్రదేశంలోని అంతర్జాతీయ జలాలనుండి ఏమైనా నౌకలువస్తే తరిమివేయడానికి యుద్ధనౌకలను తరలించింది

నిన్న హెచ్చరిక చేసిన దృశ్యా తుక్క వారంనాడు అణ్వస్త్ర పరీక్షలను ఫ్రాన్ పారంభించగలదని భావిస్తున్నారు

ఆ ప్రాంతంమీదుగా ఏ విమానమూ వెళ్ళరాదనే నిషేధం భారత కాలమానం పకారం రేపు ఉదయం 5-31 గంటలనుండి అమలులోకి వస్తుంది గతంలో నోటీసు ఇచ్చిన 48 గంటల తరువాత పరీక్షలు పారంభమైనాయి

లాంచి మునిగి 200 మంది దుర్మరణం

ఢాకా జూలై 10 (యు పి ఐ)

ఇక్కడికి దక్షిణంగా 160 కిలోమీటర దూరాన బారిసాల్ జిల్లాలో కొశాలీవద్ద 350 మంది పయనిస్తున్న మోటార్ లాంచ్ మునిగిపోగా సుమారు 200 మంది దుర్మరణం పాలైనారని తెలుస్తున్నది

153 మంది ఢాకా పయాణీకులు ఈదుకుంటూ ఒడుకు చేరుకొన్నారనీ మిగిలిన పయాణీకులను ఎక్కించుకోవడంపం "మామూమ్" అనే లాంచీ మునిగిపోయిన దనీ తెలుస్తున్నది ఈ దుర్ఘటన నిన్న జరిగింది లాంచీ సిబ్బంది ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు

పద్మ నదిపై సంభవించిన మరో లోటు పమాదంలో నిన్న 30 మంది మరణించారనిస్థానిక దినపత్రికలు పేర్కొన్నాయి

వ్యవసాయానికి, పరిశ్రమలకు ఇచ్చే విద్యుచ్ఛక్తిపై ఆంక్షలు సడలింపు

ఆగస్టు నెలాఖరులోగా పరిస్థితి పూర్తిగా మెరుగుపడుతుందని సరీన్ ఆశాభావం

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ జూలై 10

వ్యవసాయదారులు పారిశ్రామికవేత్తలూ వినియోగించు విద్యుచ్ఛక్తిపై ఆంక్షలను మరికొంత సడలించినట్టు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్ నేడు ఇక్కడ పకటించారు

వినియోగదారులు గరిష్ఠస్థాయిలో విద్యుత్శక్తి వాడుకోవడంలోగల అవరోధాలు వచ్చేనెలఖరులోగా తొలగిపోవచ్చునని ఆయన సూచించారు

కొతగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలోని పాత కు మూడవదశకు చెందిన 110 మెగావాట్ల మొదటియూనిట్ పనిచేయడం పారంభమైన తర్వాత అవసరాలకు తగినంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవచ్చునని శ్రీ సరీన్ పత్రికాగోష్ఠిలో వివరించారు మొదటి యూనిట్ ఈనెల మధ్యకాలంలో పనిచేయడం పారంభించవచ్చు ఇందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి ఐతే మొదటి యూనిట్‌పయత్నాలు సరఫరాచేసేవారు "సర్క్యులేటరీవాటర్ సిస్టమ్" బాయిలర్ ఫీడ్‌పంప్ మోటారు" మొదలైన యంత్రాలు సంనవిసరఫరా చెయకపోవడంవల అనుకున్న సమయానికి మొదటి యూనిట్‌ను పనిచెయించడం సాధ్యంకాకపోవచ్చు ఐతే యాంత్రిక లోపాలను సరిచేసి ఆగస్టు నెలాఖరులోగా మొదటి యూనిట్‌ను పనిచెయించడం సాధ్యమని భావిస్తున్నాము అని శ్రీ సరీన్ తెలియజేసారు

వర్షాకురిసి విద్యుదుత్పాదనకు ఉపయోగపడే జలాశయాలలోకి నీరురావడం వల్ల విద్యుదుత్పాదన అవకాశాలు మెరుగైనవి అయిన వివరించారు

రామగుండం 'బి' విద్యుత్ కేంద్రంలో ఎఫ్ డి పాన్‌మోటారును సంబంధించిన విద్యుదుత్పాదన దెబ్బతినకపోతే విద్యుత్శక్తి పరిస్థితి మరింత మెరుగుపడేందుకు దనా రు త్వరితగతిని ఈ మోటారును మరమ్మతు చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని కూడా ఆయన తెలిపారు మరో వారంలో రోజులలో మరమ్మతులు పూర్తయి "బి" కేంద్రం తిరిగి పనిచేయడం పారంభించవచ్చునని ఆయనచెప్పారు

రిజర్వాయర్లలోకి పరింత నీరు వచ్చి, రామగుండం 'బి' కేంద్రం తిరిగి పనిచేయడం పారంభమైతే విద్యుచ్ఛక్తి వంటిక పరింత మెరుగై ఆంక్షలను మరికొంత సడలించవచ్చునని శ్రీ సరీన్ చెప్పారు

ఆంక్షల సడలింపు

ప్రస్తుత ఆంక్షలను క్రిందివిధంగా సడలించారు

జాతీయ అర్థికవ్యవస్థలో కీలకమైన పాత్ర వహించే పరిశ్రమలు గరిష్ఠావసరాలలో 75 శాతంవరకు వాడుకొనవచ్చు వసతుంవాడుక 60శాతం ఆహారపదార్థాలు పౌనీయాలపరిశ్రమలకు గరిష్ఠఅవసరాలలోగా 60 శాతం విద్యుత్ పరిమితిలో 70శాతం వాడుకోనిస్తారు నిరంతరాయంగా విద్యుచ్ఛక్తిని వాడుకొనే పరిశ్రమలకు గరిష్ఠ అవసరాలలో 75శాతం వాడుకోవచ్చు ఇతర పరిశ్రమలలో (పాదినన్‌లో తప్ప) గరిష్ఠావసరాలలో 60శాతం విద్యుత్ పరిమితిలో 70శాతం వరకు వాడుకోవచ్చు

ఎరువుల తయారీని పెంచవలసిన అవసరాన్ని దృష్ట్యా ఎరువుల కర్మాగారాలకు సంబంధించిన తవరకు అన్నీ నిర్బంధాలను ఎత్తివేస్తున్నట్టు గవర్నర్ సలహాదారు ప్రకటించారు

విద్యుత్ వాడకం తక్కువగా ఉండే సాయంత్రం 6నుండి రాత్రి 10 గంటల సమయంలోనూ తప్పించి, మిగతా వేళల్లో వ్యవసాయ వినియోగదారులపై ఆంక్షలను తొలగించడానికి కూడా నిర్ణయించినట్టు తెలియజేసారు

ఇతర వినియోగదారులపై ఆంక్షలు కొనసాగుతాయని ఆయన చెప్పారు

ప్రధానితో చౌక్కారావు సమావేశం

న్యూఢిల్లీ జూలై 10 (పి టి ఐ)

మాజీమంత్రి తెలంగాణా నాయకుడు అయిన శ్రీ చౌక్కారావు నేడు పధాని ఇందిరాగాంధీనికలుసుకొనిచర్చలు జరిపారు

రిజర్వు బ్యాంకు మేనేజర్ గదివద్ద సిబ్బంది బైఠాయింపు

హైదరాబాద్ జూలై 10 (యు ఎన్ ఐ)

ఉద్యోగుల పెక్షపాతం పరిష్కారాన్ని విరమించాలనీ ఒక ఉద్యోగి రవర్షన ఉత్తర్వును ఉపసంహరించుకోవాలనీ కోరుతూ రిజర్వు బ్యాంకు హైదరాబాద్ కార్యాలయం ఉద్యోగులు నేడు మేనేజర్ ఓ టి యస్ బిజియార్ ఆఫీసు గది ఎదుట సామూహికంగా బైఠాయింపు జరిపారు

మేనేజిమెంటుతో సంప్రతింపులు జరపడానికి నాలుగు నెలలుగా తాము చేసిన పయత్నాన్నీ వివరించగా సామూహిక బైఠాయింపు అనివార్యమైందనీ సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ పి కృష్ణారెడ్డి చెప్పారు

ఉద్యోగులపట్ల పక్షపాతం పరిష్కారాన్ని అవలంబిస్తున్నారనేవివరాన్ని మేనేజర్ శ్రీ నంబియార్ ఖండించారు ఉద్యోగుల కాన్ఫిడెన్షల్ రిపోర్టుల గురించి చర్చలు జరగవలసిన ప్రసకే లేదనీ, రిపోర్టులో రిమార్కుల ఆధారంగా ఏ ఉద్యోగికైనా అవసరమైన చర్య తీసుకోవడంలో సామాన్య పద్ధతి నుండి వెనుకంజవేయడం జరగదని అయన యు ఎన్ ఐ విలేకరితో చెప్పారు

తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ పేరుతో కొత్తపార్టీ

మద్రాసు జూలై 10 (పి టి ఐ యు ఎన్ ఐ)

మితవాద కమ్యూనిస్టు పార్టీ నుండి ఇటీవల రాజీనామా చేసిన శాసన సభ్యుడు మనాలి కందస్వామి 'తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ" అనే పేరుతో కొత పార్టీని స్థాపించారు

ధవళ వలయం మధ్య "సుతె కొడవలి" గల అరుణ పతాకం ఈ పార్టీ పతాకంగా ఉంటుందని మార్క్సిజం-లెనినిజం ఈపార్టీ సిద్ధాంతాలని శ్రీ కందస్వామి చెప్పారు

తన వలనే మితవాద కమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా చేసి వచ్చిన శాసన సభ్యుడు శ్రీ సుబ్బయ్య తానూ ఇరువురూ ఈ పార్టీకి కన్వీనర్లుగా ఉంటామని అయన చెప్పారు

'తగు సమయమని భావించినప్పుడే బంగ్లాదేశ్ గుర్తింపు'

భుట్టోకు పూర్తి అధికారాలు ఇస్తూ పాక్ జాతీయ అసెంబ్లీ తీర్మానం

ఇస్లామాబాద్, జూలై 10 (ఎ ఎఫ్ పి)

"న్యాయమైన పరిష్కారం జరిగేవరకు బంగ్లాదేశ్ నుండి భారతీయులను గెంటివేసే వరకూ" బంగ్లాదేశ్‌ను గుర్తించే పసక్తి లేదని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో గత రాత్రి భుట్టో పకటించారు

బంగ్లాదేశ్ గుర్తింపు తీర్మానం పరిశీలన సందర్భంలో పసంగిస్తూ ఆయన పెనిధంగా పకటించారు

పాకిస్తాన్ పయోజనాలకు పూర్తిగా అనుగుణమని భావించినప్పుడు బంగ్లాదేశ్‌ను గుర్తించే అధికారం భుట్టోకు లభించేలా పార్లమెంటు ద్వారా జాతీయ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది

తీవ్ర వాదోపవాదాలతో చర్చ జరిగిన సందర్భంలో పతిపక్ష సభ్యులు రెండు సార్లు సభ నుండి వాకౌట్ చేసారు

ఈ తీర్మానం ఆమోదించడమంటే బంగ్లాదేశ్ గుర్తింపు తుది నిర్ణయం గైకొన్నట్టు కాదని గుర్తించే సమయ-వచ్చినప్పుడు" పజల ఆమోదానికి లోబడే ఆ చర్య గైకొనవలసి ఉంటుందని అంతకు ముందు భుట్టో చెప్పారు

భుట్టో పట్ల విశ్వాస పకటనకు తాము సిద్ధంగా లేమని పేర్కొంటూ అర్థమును పసంగాన్ని పతిపక్ష పార్టీల బాయికాట్ చేసాయని న్యూఢిల్లీ నుండి యు ఎన్ ఐ విలేకరి పాస్తున్నారు

పతిపక్ష పార్టీల పట్ల భుట్టో తీసుకున్న వైఖరిని నేషనల్ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ విమర్శించారు పజాస్వామిక సూత్రాలనన్నిటినిభుట్టో కాలరాసున్నారని ఆయన విమర్శించారు

యుద్ధానికి సన్నద్ధులైన రీతిలో వందలాదిమంది సైనికులు అసెంబ్లీ భవనం చుట్టూ చర్చ సందర్భంలో కాపలాగా నిలబడారు

యుద్ధసేనాలపై విదాణకుతలపడరాదని కూడా ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేసినట్టు పాక్ రేడియో తెలిపింది

పాక్ యుద్ధఖైదీలను వదలించుకోవడమే ఇందిరా అభిమతం

అమెరికన్ల బృందానికి ప్రధాని ఇందిర స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 10 (పి. టి ఐ)

పాకిస్తాని యుద్ధఖైదీలను ఇక్కడ ఉంచుకోవాలనే ఉద్దేశం భారత దేశానికి లేకలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పునరుద్ఘాటించారు వారిని వదలించుకోవాలనే కోరుకుంటున్నాము వారిని నిర్బంధంలో పెట్టి ఉంచడం ఏదో సరదా కాదు అని నేడు ఇక్కడ తనను కలుసుకున్న కాలిఫోర్నియా టిచర్ల బృందం వారితో ప్రధాని చెప్పారు

భారతదేశం తోక్కం దేనుకోకు దా ఉన్నట్టయితే బంగ్లాదేశ్ స్వతంత్రరాజ్యంగా అవతరించేది కాదన్న అభిపాయం సరికాదని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా శ్రీమతి గాంధీ చెప్పారు

యుద్ధఖైదీలు కాకుండా బంగ్లాదేశ్‌లోని బెంగాలీ యేతరులు పాకిస్తాన్‌లోని బెంగాలీల పశ్నలను కూడా ఏకకాలంలో పరిష్కరించుకోవలసి ఉంటుంది మాకు సంబంధించినంతవరకు పయత్నిస్తూనే ఉన్నాము అని చెప్పారు

శరణార్థుల విషయమై అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధీ జవాబు చెబుతూ, భారత దేశ వాదాన్ని విశదీకరించడానికి తాము విదేశాలలో పర్యటించాలనీ కొన్ని దేశాల వారు యాత్రాఖాన్ పై ఒత్తిడి తీసుకువచ్చి ఉన్నట్టయితే సమస్య పష్కారమై ఉండేదని ఇప్పటికీ తాను భావిస్తున్నానని చెప్పారు

అలవి విధానం దేశంలో కుల వ్యవస్థ మొదలైన విషయాలకు సంబంధించిన పశ్నలకుకూడా ఆమె సమాధానాలిచ్చారు

గోదావరి నీటిమట్టం శరవేగాన పెరుగుదల

భద్రాచలం జూలై 10 (పి టి ఐ)

గోదావరి నదినీటిమట్టం నిన్న సాయంత్రం నుండి శరవేగాన పెరుగుతున్నది గంటకు 0-84 అడుగుల వంతున నీటి మట్టం పెరుగుతున్నది

నేటి మధ్యాహ్నానికి నీటి మట్టం ప్రమాద సాయికి ఆరు అడుగులు మాత్రమే తక్కువగా ఉన్నది.

కాలేజి టీచర్ల సమ్మె కొనసాగినా పరీక్షల నిర్వహణ

వాయిదా ప్రసక్తి లేదని సరీన్ ప్రకటన

విజయవాడ జూలై 10 (పి టి ఐ యు ఎన్ ఐ)

ఎన్ ఎన్ ఎల్ సి మెట్రిక్ డిగ్రీ తరగతుల పరీక్షలు నిర్ణీత కార్యక్రమం ప్రకారం జరుగుతాయనీ కాలేజి టీచర్ల సమ్మె కొనసాగినా ఆ పరీక్షలను వాయిదా వేసే పసకి లేదనీ గవర్నర్ సలహాదారు సరీన్ నేడు ఇక్కడ ప్రకటించారు

ఆ పరీక్షలను ఇంతకుముందు వాయిదా వేయడానికి కూడా ప్రశ్న పత్రాల ముద్రణలో జాప్యమే కారణం తప్ప కాలేజిటీచర్ల సమ్మె కాదని పత్రికా విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ ఆయన చెప్పారు

సార్వజనీనంత మేరటీచర్ల అర్థన్యాయాలను పధానంగా జీతాల చెల్లింపు విషయానికి సంబంధించిన కోర్కెలను ఆమోదించడానికి పభుత్వం సంసిద్ధత పకటించిందనీ నిధుల మొదలైన ఆర్థికాంశాలను పరిశీలిస్తున్నదనీ ఇతర సమస్యలను గురించి కూడా ఆలోచిస్తున్నదనీ తెలిపిందనీ ఆయన అన్నారు

నిర్ణీత కార్యక్రమం పకారం పరీక్షలు జరుపుతామని నేటి ఉదయం తమతో సమావేశమైన విద్యార్థి పతినిధులకు శ్రీ సరీన్ హామీ ఇచ్చారు సమ్మె విరమించవలసిన ఆవశ్యకతను టీచరు గురించేట్టు చేయడం విద్యార్థుల బాధ్యతనికూడా ఆయన చెపారు

పి. చిన్నప్పరెడ్డికి రష్యా ఆహ్వానం

మద్రాసు జూలై 10 యు ఎన్ ఐ

ఈనెల 10వ తేదీనుండి మాస్కోలో జరిగే అంతర్జాతీయ లలిత కళల వంశపాల్గొనవలసి గా తెలుగు సినీమాదర్శక నిర్మాత శ్రీ పి చిన్నప్పరెడ్డిని రష్యా అహ్వానించింది

పరారీకి యత్నించిన ముగ్గురు పాక్ యుద్ధ ఖైదీల కాల్చివేత

న్యూఢిల్లీ జూలై 10 పి టి ఐ

యుద్ధఖైదీల శిబిరంనుండి నిన్న రాత్రి పారిపోవడానికి యత్నించిన ముగ్గురు పాక్ యుద్ధఖైదీలు కాపలాదారు తప్పనిసరి అయి కాల్చిన జరపగా మరణించారని అధికారి పకటన పేర్కొంటున్నది

శిబిరంచుట్టూ ఉన్న రెండు ముళ్ళకంచెలనుదాటి ఇద్దరు పరుగెత్తిపోతున్నారు మూడవఖైదీ కంచెపైనుండి అవతలకు దూకుతున్నాడు ఉన్నాడు అగిపోవలసి దన్న హెచ్చరికలను వారు త్యక్షపెట్టకపోవడంతో సెంట్రీలాల్పులు జరిపారు

ఆంధ్ర పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నగరంలో మరికొన్ని సీట్లు రిజర్వేషన్

గుంటూరు సమావేశంలో సరీన్ ప్రకటన

గుంటూరు జూలై 10 (యు ఎన్ ఐ పి టి ఐ)

విద్య కళాశాలల సీట్ల విషయంలో ఇదివరకే కల్పించిన రిజర్వేషను కాకి ఆంధ్ర ప్రాంతం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం హైదరాబాద్ నగరంలో అదనంగా మరికొన్ని సీట్లను రిజర్వు చేయనున్నట్టు రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్ చెప్పారు

శ్రీ సరీన్ నిన్న ఇక్కడ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్ర విద్యార్థుల నుద్దేశించి పసంగిస్తూ పైవిధంగా చెప్పారు

గుంటూరులో విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలన్న విద్యార్థుల కోర్కెను పసావించి రాష్ట్ర పభుత్వ ఆర్థిక పరిస్థితి పస్తుతానికి కొత యూనివర్సిటీ ఏర్పాటు సాధ్యంకాదని ఆయన అన్నారు

ఇవాహరిలాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ తరహాలో గుంటూరులోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని అన్నివిధాల గుణకర విశ్వవిద్యాలయంగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ఒక మెమొరాండంలో శ్రీ సరీన్‌ను విజ్ఞప్తి చేశారు

పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రానికి భవనాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయానికి జిల్లా కలెక్టర్ శ్రీ అయ్యాలరాజు విజ్ఞప్తి చేయగా అక్కడికక్కడే లక్ష రూపాయిలు వసూలైనాయి ఆ సొమ్మును చెక్కుల రూపంలో శ్రీ సరీన్‌కు అందజేశారు

ఇహామా దీవులకు స్వాతంత్ర్య ప్రదానం

నాసావ్ ఇహామా, జూలై 10 (ఎ పి)

ఇహామా దీవులు నిన్న అర్థరాత్రి స్వాతంత్ర్యం పొందాయి 50 వేల మంది పజల సమక్షంలో జరిగిన స్వాతంత్ర్య పదవోత్సవానికి పధాని లార్డ్ పిలిప్ లింగ్ బిలిక్ రాకుమారుడు చార్లస్ అధ్యక్షం వహించారు

అమెరికా మ్యూజాలతోసహా 52 దేశాల అధికార పమాణాలు పాల్గొన్న తతంగంలో యునైటెడ్ స్టేట్స్ దీవిసి ఇహామా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

సువరీ కలంబస్ నవ పపంచాన్నేవ ఇహామా దీవులపైనే పథమంగా కాలుపెట్టారు

480 సంవత్సరాల బ్రిటిష్ పాలన స్వాతంత్ర్య ఇహామాదీవుల స్వాతంత్ర్య పౌరదినపి ఇహామా సముదాయ లోని 700 దీవులను 30 ద్వీపాలలో మాత్రమే పజలు నివసిస్తారు ఇహామా జనాభా 1 లక్ష 46 వేలు

967 నుండి నలభై పజల అధ్యుదయ లిబరల్ పక్ష అధికారంలోఉన్నది.

నియామకాలకుమినహాప్రమోషన్లుమొదలైన వాటికిముల్కీసూత్రంవర్తించదని హైకోర్టుతీర్పు

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ జూలై 10

తెలంగాణా పాంతంలో పభుత్వోద్యోగాల విషయంలో మొదట నియామకాలలో మినహా తదుపరి పమోషన్ సీనియారిటీరిజర్వేషన్‌తాత్కాలికమైన లేఖాయామె ఉద్యోగుడు డి రవిచంద్రమెంట్ లేక తొలగింపు దశలలో పాత ముల్కీనిబంధనలు కాని ఇటీవల అమలులోకి తెచ్చిన ముల్కీ నిబంధనాని వర్తించరని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎమ్ కృష్ణారావు నేడు ఒక కీలక తీర్పు ఇచ్చారు

ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కి చెందిన శ్రీ ఎమ్ వెంకటేశ్వరరావు మరి ఇద్దరు ఫేవిన్‌హౌస్ ఆఫీసర్లు ఈ రిట్ దరఖాస్తు దాఖలు చేసుకొన్నారు తెలంగాణా పాంతంలో అసిస్టెంట్ డివిజనల్ పెర్సనల్ ఆఫీసర్ పదవులలోఉన్న శ్రీ మహమ్మదీంసూల్ ఖాన్‌ను మరొకపతివాదిని రివర్టుచేసి తమకు పమోషన్ ఇవ్వాలని దరఖాస్తుదారులు కోరారు

దరఖాస్తుదారులు ఆంధ్ర పాంతానికి చెందినవారు అసిస్టెంట్ డివిజనల్ పెర్సనల్ ఆఫీసర్లుగా పమోషన్లకు 1966లో తయారైన పతికలో దరఖాస్తుదారుల పేర్లు ఉన్నాయి ఈ పట్టికలో దరఖాస్తుదారు పేరు తర్వాత శ్రీ మహమద్ యూసూఫ్ ఖాన్ పేరు ఉన్నది

శ్రీ మహమద్ యూసూఫ్ అనే మరో పతిపాది పేరు పటికలోలేదు అయితే ఈ పతి ఇద్దరూ పదుర్వాయి శరీరేసిన

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

బుధవారం, జూలై 11

స్వస్తి శ్రీ శాంధ్రమాన ప్రమాది నామసంవత్సర ఆషాఢ శుక్ల ఏకాదశి ఉదయం గం. 7-35 నిం॥ వరకు తదుపరి ద్వాదశి అనూరాధ రాత్రి గం 2-58 నిం॥ వరకు తర్వాత జ్యేష్ఠ నక్షత్రం సూర్యోదయాత్పూర్వం గం 4-28 నిం॥ నుండి ఉదయం గం 6-12 నిం॥ వరకు.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ, బంధు మిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత నాట్య, కళనిధ్రత సంబంధ విషయములకూ గృహవసతియందు మార్పులకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం: కొంది బంగారములు స్థాపులు షేర్లు యథాతథముగా నుండును కూలెలు, మూలిగింపులు, ధర హెచ్చును. ప్రతి, జనపనార, ధర తగ్గును.

ఆంధ్రభూమి

బుధవారం 11, జూలై 1973

వంచకుడితో మన ప్రభుత్వ వ్యవహార సరళి

భారత, బంగ్లాదేశ్‌ల ఉమ్మడి ప్రతిపాదన ప్రాతిపదికగా చర్చలకు సుముఖత కనపరచడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతో జాప్యం చేసినందుకు శ్రీ పి ఎన్. హక్సర్ ఆశ్చర్యాన్ని ప్రకటించారు. ఢాకానుండి ఢిల్లీకి తిరిగివచ్చిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని ప్రత్యేకదూత శ్రీ హక్సర్ కొంత ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ఆలస్యంగానైనా పాకిస్తాన్ మనతో చర్చలకు అంగీకరించినందుకు ఆయన ఎంతో సంతోషిస్తున్నట్టు కనపడ్డారు. ఐతే, హక్సర్‌గారి ఆశాభావానికి ఆధారాలు అంతగా కానరావడంలేదు పాక్ నియంత శ్రీ భుట్టో క్రిందటి శనివారం రావల్పిండిలో టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ, జరగబోయే చర్చలలో పాక్ అధికారులకు పరిమితమైన అవకాశాన్ని మాత్రమే ఇచ్చినట్టు చెప్పారు. భారత, బంగ్లాదేశ్ ఉమ్మడి ప్రతిపాదనల ప్రాతిపదికపై చర్చలకు భుట్టో అంగీకరించలేదు. ఆ ప్రకటనలోని అంశాలపై వివరాలు తెలుసుకోవడంవరకే చర్చలు పరిమితమవుతాయని స్పష్టీకరించారు. "నాందీ ప్రస్తావనల అనంతరం అత్యున్నత స్థాయిలో చర్చలకు అవకాశం ఏర్పడాలి" అన్నారు. మొన్న సోమవారంనాడు తన జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో మరి కొన్ని అంశాలను కుండ బద్దలుకొట్టినట్లు తెలియజేసారు. ఉభయ దేశాల మధ్య పరిస్థితులు తిరిగి సౌమ్యస్థాయికి రావాలంటే ముందుగా పాక్ యుద్ధఖైదీలను విడుదలచేసి తీరాలన్నారు. తను చెప్పినది మన మనస్సుకు గట్టిగా హత్తుకుంటుందో, లేదో అన్నట్టుగా మరో అంశాన్ని రెట్టించారు. బంగ్లాదేశ్‌లో బీహారీల సమస్య చర్చించడం నిష్ఫలమన్నారు వెదరింపులు కొనసాగుతున్నంతవరకు వాళ్ల సమస్యగురించి మాట్లాడటం అనవసరమన్నారు. యుద్ధఖైదీల విషయంలో బేరసారాల ప్రసక్తి లేకండా, జెనీవా ఒడంబడిక ప్రకారం వాళ్లను బేషరతుగా విడుదల చేయడం మినహా భారతదేశానికి మరోమార్గం లేదన్నారు. ఇక పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల సంబంధాల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్ ప్రభుత్వం గతాన్ని పూర్తిగా విస్మరించి నేరుగా పాకిస్తాన్‌తో కొత్త బంధనాలు సృష్టించుకోవడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలన్నారు.

భుట్టో మహాశయుడు అడుగడుగునా ఇలా ద్వంద్వ వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తూ రెండు నాల్కలతో ప్రవచిస్తూ వంచనాశిల్పాన్ని ప్రయోగిస్తుంటే హక్సర్‌గారేమో చర్చలకు పాకిస్తాన్ ముందుకు వస్తుందని నంబరవడుతున్నారు. భుట్టోకు సంబంధించినంతవరకు భారత, బంగ్లాదేశ్ ఉమ్మడి ప్రతిపాదనలనేవి లేనేలేవు తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళన్నట్టు తన షరతులమీదనే రాజీ కుదరాలి లేదా తన తడాఖా చూపిస్తానన్నట్లు బెదరింపులకు దిగాడు. 1971 సాయుధ సంఘర్షణలో ఏదో యాదృచ్ఛికంగా మనకు విజయం లభించిందని అతనివ్యాఖ్య. మరోసారి యుద్ధంవస్తే మనం గెలవడం అసాధ్యమని హెచ్చరిస్తున్నాడు. అనగా మరో యుద్ధం గురించిన ఆలోచనలు అతడి మనస్సులో మెదులుతున్నాయనిగదా సారాంశం నిన్న మొన్ననే ఒక అమెరికన్ పత్రికా విలేకరితో మాటాడుతూ మన గురించి ఎన్నెన్నో చులకన భావాలు వెలువరించాడు. పొరపాటున యుద్ధంలో గెల్చినప్పటికీ ఆ తర్వాత సంప్రదింపులలో, చర్చలలో అడుగడుగునా పాకిస్తాన్ చేతులలో మనం ఓడిపోయామని ఎత్తిపొడిచాడు. అతడు చెప్పింది అక్షరాలా నిజం. అందుకే విషాదకరం. యుద్ధం ముగిసిన నాటినుండి ప్రతి మట్టంలోనూ పాకిస్తాన్‌కు మన ప్రభుత్వం అడుగడుగునా లాభం చేకూరుస్తూ ఎక్కడికక్కడ రాజీ పడుతూ ప్రతిఫలంగా మనకు ఏమీ దక్కనివిధస్థితి తెచ్చిపెట్టుకుని ఏమిచేయాలో తోచక తికమక పడుతున్నది. యుద్ధంలో మనం ఆక్రమించుకున్న పాక్ భూభాగాలను ఆధారంగా తిరిగి ఇచ్చివేస్తే అందుకు ప్రతిఫలంగా తక్కిన విషయాలలో పాకిస్తాన్ రాజీపడి ఒకదారికి వస్తుందని మనప్రభుత్వం అంచనా వేసుకుంది. ఆశలు అడియాసలైనాయి. మన స్వాధీనంలో ఉన్న ఐదువేల చదరపుమైళ్ళ పాక్ భూభాగాన్ని భుట్టో మహాశయుడు కపటోపాయంతో చిటికెలో లాక్కున్నాడు ఆక్రమిత భూభాగాలను ఇచ్చివేయడంలో వివేకరహితమైన ఔదార్యాన్ని, యుద్ధఖైదీలను ఇక్కడ బంధించి ఉంచడంలో హానికరమైన అవివేకాన్ని ప్రదర్శించి, చివరకు రెండు విధాలా మన ప్రభుత్వం నష్టపోయింది అలాకాకండా మొదట్లోనే యుద్ధఖైదీలను పంపించివేసి, ఆక్రమిత ప్రాంతాన్ని వదలకండా పట్టుకుంటే భుట్టో మహాశయుడు విధిగా దారికి వచ్చేవాడు అతడికి ఖైదీలను స్వదేశానికి రప్పించుకోవలసిన అగత్యం అంతగా లేదు వాళ్ళ పోషణభారాన్ని మనకే వదలి వాళ్ళని, మన మెడకు చుట్టివేసి, తన భూభాగాన్ని మెల్లగా తీసుకున్నందువల్ల పాక్ ప్రజల అభిమానాన్ని రెండింతలు చూరగొన్నాడు. ఇన్ని అనుభవాల తర్వాతనైనా మనం గుణపాఠాలు నేర్చుకున్నామా? పట్టుసడలకండా ఉండగలుగుతున్నామా? లేదు రేపో మాపో జరగబోయే చర్చలు ఢిల్లీలోనే జరగాలని మొదట మన ప్రభుత్వం నూచించింది. ఆ సమయంలో బంగ్లా ప్రభుత్వ ప్రతినిధులు మనకు అంధుబాటులో ఉండాలి గనుక ఢిల్లీ తప్ప, పాకిస్తాన్‌లో జరగడం వీలుపడదని స్పష్టీకరించింది. నిన్న హక్సర్ గారు ఏలనోగాని మెట్టు దిగారు. సిద్ధాంతపరమైన కారణాలు ఏవైనా పాకిస్తాన్‌కు ఉంటే వారి భూభాగంలోనే చర్చలు జరపడానికి మన ప్రభుత్వం అభ్యంతరం చెప్పబోదన్నారు ఇలా అడుగడుగునా దిగజారుడు భుట్టోగారి మంచితనం మీదా ఎప్పటికైనా దారికి రాకపోతాడా అనే అంచనామీదా అర్థంలేని విశ్వాసం పెట్టుకుని ప్రతిసారీ బోల్తాపడుతున్నాము

సిమ్లా ఒడంబడిక ఇంకా అమలులోనే ఉన్నదని హక్సర్ గారన్నారు. దానికి ఏనాడో కాలం చెల్లింది. సిమ్లా ఒడంబడికలో అతిముఖ్యమైన సూత్రం ద్వైపాక్షిక సమావేశాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం, మూడవ పక్షం ప్రమేయంలేకండా వ్యవహరించడం. భుట్టో మహాశయుడు యుద్ధఖైదీల సమస్యను పురస్కరించుకుని ప్రపంచ న్యాయస్థానంలో అభియోగం దాఖలు చేసిన మరుక్షణంలోనే సిమా ఒడంబడిక ప్రయోజనం అంతరించింది బంగ్లాదేశాన్ని గుర్తించడానికి ప్రెసిడెంట్ భుట్టోకు అధికారమిస్తూ పాక్ జాతీయ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానంపై శ్రీ హక్సర్ వ్యాఖ్యానినూ ఆలస్యంగా నైనప్పటికీ పాకిస్తాన్ యథార్థాన్ని గుర్తించడానికి సిద్ధపడుతున్నదన్నారు అంతకు ముందు రోజునే శ్రీ భుట్టో రావల్పిండిలో ప్రసంగిస్తూ, ఇప్పట్లో బంగ్లాదేశ్‌నుగుర్తించే ప్రసక్తిలేదన్నారు యుద్ధఖైదీలను బేషరతుగా విడుదల చేయాలి బంగ్లాదేశ్ తలపెట్టిన యుద్ధ నేరస్థుల విచారణ సంకల్పాన్ని విడనాడాలి బీహారీ ముస్లింల పరటాయింపు ప్రసక్తి మానుకోవాలి ఇవన్నీ జరిగిన తర్వాతనే బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య ఆలోచిస్తామన్నారాయన ఇలా ప్రతి అంశంలోనూ మడత పేచీలు వేస్తూ హుంకరిస్తూ జబర్దస్తీగా వ్యవహరిసున్న భుట్టో రేపటి చర్చలను ప్రయోజనకరం చేయిస్తాడనే అవకాశం ఏ కోశానా లేదు పైగా గత చరిత్రను మనకు జ్ఞాపకంచేస్తూ, అలనాడు మొగల్ సైన్యాలు కైబర్ కనుమలనుండి విజయవంతంగా దాడిచేసూ ఢిల్లీ దాకావచ్చి రాజ్యాలు స్థాపించిన సంఘటనని విస్మరించడం భారతదేశానికే నష్టదాయకం అంటూ బెదరించారు. మొగల్‌దాడులను అర్థచేసినందుకు భుట్టోకు ధన్యవాదాలు కేంద్ర ప్రభుత్వం ఇకనైనా భుట్టో ధూర్తత్వాన్నీ, కపటోపాయాన్నీ గ్రహించి, వజ్ర సంకల్పంతో వ్యవహరిస్తే తప్ప సమస్య ఇప్పట్లో పరిష్కారంకాదు. పురాణజాడ్యం వలె వెన్నాడుతూనే ఉంటుంది.

ధరల పెరుగుదలపై ఈనెల 20న రాష్ట్ర వ్యాపారస్తుల చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యాన ఈ నెల 20 వ తేదీన జరిగే రాష్ట్ర వ్యాపారుల సభలో ధరల పెరుగుదల సమస్యను గురించి చర్చిస్తారు

భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు జూలై 21వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల దక్షిణ ప్రాంతీయమహాసభలో గూడా ధరల పెరుగుదలను గురించి చర్చిస్తారు

రాష్ట్ర వ్యాపార ప్రతినిధుల సమావేశంలో ధరల పెరుగుదలను గురించేగాక, విద్యుచ్ఛక్తి రవాణా నిత్య సౌకర్యాలు, భూవసతి మొదలైన సమస్యలను గురించి రాష్ట్రంలో అమ్మకం పన్ను సమస్యగురించి ఆర్థిక పరిస్థితులను గురించి కూడా చర్చిస్తారని రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి వి సీతారామస్వామి ప్రకటించారు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 150 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు. సమావేశం జూబిలీ హాలులో జరుగుతుంది

పరిశ్రమలు విద్యుశ్శక్తి కొంతవల్ల బాగుకొంతవల్ల అనులవిస్తున్న చిక్కులను సమావేశం పరిశీలిస్తుందని జాతీయ సమాఖ్య సెక్రటరీ జనరలు శ్రీ జి. ఎల్. బన్యాల్ చెప్పారు

జంటనగరాలను స్వేచ్ఛా మండలం చేయాలన్న ప్రతిపాదనపై విమర్శ

యావత్ తెలంగాణా ప్రజలు ప్రతిఘటిస్తారని ఫోరమ్ హైదరాబాద్ జిల్లాశాఖ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

ముల్కీ సమస్యకు రాష్ట్ర విభజన తప్ప వేరే పరిష్కారాన్ని అంగీకరించరాదని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

దాదాపు ఐదు వందల మంది కార్యకర్తలు సర్పంచ్‌లు శాసన సభ్యులు పాల్గొన్న ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ లోజ్ రెడ్డి అధ్యక్షత వహించారు తెలంగాణా పయోజనాలను పణంగా పెట్టి తమ ప్రయోజనాలను స్వార్థరాజకీయ నాయకులు చివరకు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సమావేశం ఆమోదించిన ఒక తీర్మానంలో హెచ్చరించారు

జంటనగరాలను స్వేచ్ఛామండలం చేయాలన్న వాదనను ఖండిస్తూ, కేవలం నగర ప్రజలేకాదు తెలంగాణాలోని అన్ని జిల్లాల ప్రజలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటిస్తారనీ జిల్లాలో ఉండే ప్రజల జీవితమూ భవిష్యత్తూ ఈనగరంతో ముడిపడి ఉన్నదనీ ఈతీర్మానంలో ప్రకటించారు

కలరావల సంభవించినట్టు దెబ్బతున్న బావులు చాలావరకు ఆశలి బావులని తెలంగాణాలో ఇంకా తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితి ఏర్పడి ఉన్నదనీ ఆహార పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. కరువు పనులను కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఒక జిల్లానుండి మరొక జిల్లాకు ఆహార ధాన్యాలు ఎగుమతి దిగుమతులపై గల నిషేధాన్ని తొలగించివేయాలని ఈతీర్మానంలో కోరారు

ప్రజలు ఇంత తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటూ ఉండగా ప్రభుత్వం కిసు బకాయాలను ఇతర బకాయాలను గోళ్ళూడగొట్టి వసూలు చేయడానికి పూనుకోవడం శోచనీయమని ఈ తీర్మానంలో విమర్శించారు

ఈ జిల్లాలో పంచాయతీ సమితిస్థాయిలో కూడా ఇలాంటి సమావేశాలే జరుగుతాయని ఈ సమావేశంలో నిర్ణయించారు

బల్లకట్టు ప్రమాదంలో ఐదుగురి మరణం

మరి ఐదుగురి గల్లంతు : పశ్చిమ గోదావరిజిల్లాలో దుస్సంఘటన

హైదరాబాద్ జూలై 10 (యు ఎన్ ఐ)

పశ్చిమ గోదావరి జిల్లా మండపాక సమీపాన సుమారు 40 మంది వ్యవసాయ కార్మికులను ఆవలి ఒడ్డుకు చేరవేస్తున్న బల్లకట్టు కాలువలో తల్లకిందులై పోయిన ఫలితంగా ఐదుగురు మృతి చెందారని మరి ఐదుగురిజాడ తెలియలేదనీ నేడుఇక్కడకు అధికారికంగా సమాచారం అందినది.

సుమారు 30 మంది ఆడ మగలు మాత్రం ఆ గండంనుండి బయటపడ గలిగారు

మునిగిపోయిన ఐదుగురి దేహాలు వెలికి తీసారు జాడ తెలియని మిగతా ఐదుగురి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

హైకోర్టు తీర్పు

(12వ పేజీ తరువాయి)

ఉత్తర్వువల్ల తెలంగాణా ప్రాంతంలో అసిస్టెంట్ డివిజనల్ ఫెర్ ఆఫీసర్లుగా నియమితులైనారు

చట్టబద్ధమైన నిబంధనలు రాష్ట్ర మంత్రిమండలికి ఒకే సీనియారిటీ జాబితాకు వీలుకల్పించగా రాష్ట్ర ప్రభుత్వం ముల్కీ సూత్రం ప్రాతిపదికపై ప్రాంతంవారీగా పదోన్నతి పద్ధతిని అనుసరించిందని దరఖాస్తుదారులు వాదించారు

రాష్ట్ర ప్రభుత్వం విధానం ఫలితంగా ప్రభుత్వోద్యోగుల రిట్ దరఖాస్తుల సంఖ్య విపరీతంగా పెరిగినదని న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు అన్నారు ప్రభుత్వం సవ్యంగా న్యాయసలహాలు పొందనీ విచక్షణారహితంగా పరిపాలనా ఉత్తర్వులు జారీ చేయడం మానుకోవాలనీ న్యాయమూర్తి సలహా ఇచ్చారు

హుసేన్‌తో సుహార్తో చర్చలు రద్దు

జకార్తా, జూలై 10 (రాయిటర్)

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి కమాల్ హుసేన్‌తో నేడు జరపవలసిన చర్చల కార్యక్రమాన్ని ఇండొనీషియా అధ్యక్షుడు సుహార్తో రద్దు చేసుకున్నారు అయితే, దానికి కారణమేమిటో ప్రభుత్వ ప్రతినిధి తెలపలేదు

సమావేశ సమయాన్ని ఏమైనామార్చారా అనే విషయాన్ని గురించి కూడా అధ్యక్షభవన ప్రతినిధికానీ, విదేశాంగశాఖ ప్రతినిధికానీ, చెప్పలేక పోయారు.

కమ్యూనిస్టుపార్టీలో మార్క్సిస్టుల చేరిక

హైదరాబాద్ జూలై 10 (పి టి ఐ)

శాసన సభ్యుడు పి. సన్యాసిరావు కె వెంకటరమణ, అప్పలనాయుడుగార్ల నాయకత్వాన విశాఖపట్నం తాలూకాకు చెందిన వంద మంది మార్క్సిస్టుపార్టీ సభ్యులునేడు మితవాద కమ్యూనిస్టుపార్టీలో చేరారు

ఈ ముగ్గురు నాయకులు మార్క్సిస్టు పార్టీకి రాజీనామా ఇవ్వడానికి కారణాలు వివరిస్తూ ఈ పార్టీ విధానాలు దేశంలో ప్రస్తుతం ఉన్న వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేనందువలనూ ప్రజాస్వామ్య విప్లవ పరిపూర్ణతను సాధించడం లక్ష్యంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతా సాధనకు తోడ్పడేవిగా ఈ పార్టీ విధానాలు లేనందువలనూ ఈ పార్టీ నుండి వైదొలగ వలసివచ్చినదని చెప్పారు

మితవాద కమ్యూనిస్టు పార్టీ విధానాలు సరియైనవని ఆదరణలో రుజువయినదనీ, "దేశంలో కమ్యూనిస్టు శక్తులన్నిటిని ఏకం చేయవలసిన ఆవశ్యకతఎంతైనాకలదని భావిస్తున్నందువలనూ" తాము కమ్యూనిస్టు పార్టీలో చేరామని ఈ నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు

కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మండలి సంయుక్త కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ ఈ నిర్ణయంపట్ల హర్షం ప్రకటిస్తూ వీరు కమ్యూనిస్టుపార్టీలో చేరడంవల్ల విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తోడ్పాటు చేకూరినదని అన్నారు.

గత పదమూడునెలలలో మనరాష్ట్రంలో దాదాపు పదిహేనువందలమంది మార్క్సిస్టులు కమ్యూనిస్టుపార్టీలో చేరారని డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ చెప్పారు

కరవీరును అప్పుడిపోపై పోలీస్‌దాడి: 12 వందల సీసాలు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

ఈ రోజులో బీర్‌ను కూడా కలి చేసున్నారు కలి చేసున్నారనే అనుమానంపై అబిడ్స్‌లోని ఒక హోల్‌సేల్ డిపోనుండి పోలీసులు 12 వందల బీర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు ఆ సీసాలలోని బీర్ కలి చేసుకని తెలిసింది.

బాడర్‌మాట్ ప్రాంతంలోని ఒక బార్ షాపుకు వెళ్ళి వారికి కల్లి బీరును ఇసున్నారని పోలీసులకు ఫిర్యాదు అందగా వారు ఈ చర్య తీసుకున్నారు ఆ బార్ షాపులో 90 సీసాల బీరును వారు స్వాధీనం చేసుకున్నారు. ఆ బీర్ గడువు కలువాసన వచ్చినదట తర్వాత పోలీసులు ఆ బార్ షాపుకు మద్యాన్ని సరఫరా చేసే సేల్స్ డిపోకు వెళ్ళి అక్కడి నిలువలను స్వాధీనం చేసుకున్నారు

20న రాష్ట్ర వాణిజ్య వేత్తల సమావేశం

హైదరాబాద్ జూలై 10 (యు ఎన్ ఐ)

రాష్ట్ర వాణిజ్య వేతల సమావేశాన్ని ఈ నెల 20 వ తేదీన భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షులు భరత్‌రామ్ ప్రారంభిస్తారు.

ఈ సమావేశంతోపాటు మరుసటి వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య దక్షిణ ప్రాంతీయ సభ జరుగుతుంది

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమలమండలుల సమాఖ్య అధ్యక్షులు సి వి. సీతారామస్వామి పతిభావిలేకరుల సమావేశంలో ఈ సమాచారాన్ని వెల్లడించారు

రాష్ట్రంలోని వాణిజ్యవర్గాలను ఎదుర్కొనే వివిధసమస్యలను జూలై 20న జరిగే సమావేశంలో చర్చించుతారు ధరలు పెరుగకుండా అదుపుచేసేయడం, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తి రవాణా సౌకర్యాలు, నీరు స్థలం, అమ్మకంపన్ను సాధారణ ఆర్థికస్థితి మొదలయిన అంశాలను కూడా ఈసమావేశం చర్చించుతుంది.

నిత్య జీవితావసర సరుకుల సరఫరాకు సంబంధించిన పథకాన్నికూడా ఈసమావేశం చర్చించుతుంది. జీవితావసర సరుకులయిన బియ్యం, గోధుమ, గోధుమ ఉత్పత్తులు, పప్పుధాన్యాలు, కిరసనాయిలు వనస్పతి, వంట నూనెలు వంటదారను ఈస్కీము కింద సరఫరా చేస్తారు

21వ తేదీన జరిగే దక్షిణ మండల సమావేశం ఆంధ్ర ప్రదేశ్, మైసూర్ కేరళ, తమిళనాడులోని వాణిజ్య వర్గాలు ఎదుర్కొనే సమస్యలను చర్చించుతుంది ఈ ప్రాంతంలో ప్రధానంగాకల లొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతనుకూడా చర్చించుతారు

ఆగస్టు 1న సమ్మెకు ఎ.జి. ఆఫీసు క్యాంటీన్ సిబ్బంది నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 10

గత 21రోజులుగా తమ కోర్కెల సాధనకుగాను ఆందోళన చేసున్న అకౌంటెంట్ జనరల్ ఆఫీసు డిపార్ట్‌మెంటల్ క్యాంటీన్ సిబ్బంది ఆగస్టు 1వ తేదీన సమ్మె చేయడానికి నిర్ణయించుకున్నారు

క్యాంటీన్ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ వి కృష్ణమూర్తి ఒక పత్రికా ప్రకటనలో పనివారలు సల్లబట్టీలు ధరించి పతిరోజు క్యాంటీన్ ముందు ప్రదర్శనలు జరుపుతున్నారని తెలిపారు

క్యాంటీన్ సిబ్బంది తమ ఉద్యోగాలను క్రమబద్ధం చేయాలని, వర్గీకరించాలని కనీస వేతనాలను చెల్లించాలని కోరుతున్నారు జూన్ 30వ తేదీన నిరసనదినాన్ని జరిపి అకౌంటెంట్ జనరల్‌కు, కంట్రోలర్ అడిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకు తమ కోర్కెలు పరిష్కరించవలసినదిగా లేఖలు వ్రాశారు

సర్దార్ పటేల్ రోడ్డు వీరహనుమాన్ దేవాలయం ట్రస్టీలబోర్డు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 10

సికిందరాబాద్ శర్దారిపటేల్ రోడ్‌లోకలవీర హనుమాన్ దేవాలయానికి వారసత్వంలేని ట్రస్టీలుగా మూడు సంవత్సరాల కాలానికి ఈ దిగువవారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినది

శ్రీ యుతులు జీవన్‌సింగ్, రఘునాథరావు తిమ్మనరాజు, జగన్నాథరావు, ఎన్ వి రంగం, ఉప్పల వీరేశలింగం డి ఈశ్వరయ్య కైలేష్‌రామేశ్, ట్రస్టీలబోర్డు చైర్మెన్‌గా కైలేష్‌రామేశ్ ఎన్నికయినారు.

గుజరాత్ లో రాష్ట్రపతి పాలన తప్పించడానికి 'సాయశక్తులా కృషి'

అహమదాబాద్ జూలై 10 (యు ఎన్ ఐ)

నాయకుని ఎన్నిక సమస్యపై గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో రాజకీయ పరిస్థితి ఇప్పటికీ అస్పష్టంగానే ఉన్నది

అధికార వర్గానికి చెందిన ఒక ప్రతినిధి నేడు విలేకరులతో మాటాడుతూ, గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన విధి పునరావిర్భవించడం కోసం తమ వర్గం సాయశక్తులా ప్రయత్నించగలదని పకటించారు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ప్రస్తుతం ఉత్పన్నమైన సంక్షోభం ద్వారా పరిపాలనా బాధ్యతకూడా ఏమీ ఉండదనీ పార్టీ ఆ తరంగిక వ్యవహారమైన ఈ వివాదాన్ని పరిష్కరించుకోగల శక్తి సామర్థ్యాలు తమకు కలవని ఆ ప్రతినిధి అన్నారు

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తోడ్పాటు చేసుకునే అవకాశం ఇప్పటికి లేకపోలేదని కూడా ఆయన చెప్పారు

కొత్త నాయకుని ఎన్నిక కోసం వచ్చే శనివారంమధ్యాహ్నం జరుగనున్న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి హాజరయ్యేందుకు వీలుగా ఆ శనివారం సాయంత్రానికల్లా రాజధాని నగరంలో హాజరుగా ఉండాలని పార్టీ శాసన సభ్యులందరికీ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి నేడు నోటీసులు పంపారు

ప్రత్యర్థి వర్గాల మధ్య రాజీకి ప్రయత్నించడం కోసం కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ శుక్రవారం నాడు అక్కడకు వస్తున్నారు

లెజిస్లేచర్ పార్టీలో మెజారిటీ తమకే ఉందని ఇరువర్గాలవారు చెప్పుకొంటున్నారు.

విద్యుచ్ఛక్తి కొరతపై ఆగస్టు 25న సమావేశం

హైదరాబాద్, జూలై 10 (యు ఎన్.ఐ)

విద్యుచ్ఛక్తి కొరతను గురించి చర్చించడానికి భారతవాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఆగస్టు 25వ తేదీన ఇక్కడ సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నది ఈ సమావేశంలో కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రణాళికా మంత్రి ధార్ పాల్గొంటారని సమాఖ్య కార్యదర్శి జి ఎల్ బన్యాల్ తెలిపారు

విద్యుచ్ఛక్తి కొరతనే కాక విద్యుచ్ఛక్తి ఉత్పాదనను పెంచే విషయం కూడా ఈ సమావేశం చర్చించుతుంది.

హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ కార్యకలాపాల్లో ఉర్దూ భాష వాడకం

ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు సరీన్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

హైదరాబాద్ జిల్లాలో ఉర్దూ మాటాడే ప్రజల సంఖ్య 15 శాతం పైగా ఉన్నదృష్ట్యా, మొత్తం జిల్లాలో తెలుగుతోపాటు ఉర్దూ భాషను కూడా అధికార కార్యకలాపాలలో ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశించినట్టు గవర్నర్ సలహాదారు సరీన్ ప్రకటించారు.

ఇంతవరకూ హైదరాబాద్ నగరంలోనూ, హైదరాబాద్ జిల్లా తాలూకాలోనూ మాత్రమే ప్రభుత్వ కార్యకలాపాలలో ఉర్దూ భాషను ఉపయోగించాలని ఉత్తరువు ఉన్నది ఇప్పుడు మొత్తం జిల్లాకు వర్తింపచేసూ ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది

రోడ్లు, భవనాల విభాగంవారు జారీ చేసే టెండరు నోటీసులు వేలం నోటీసులు, ఎక్సయిజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి జారీ అయే వేలం నోటీసులలోనూ మత్స్య పారిశ్రామికశాఖ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి జారీ అయే వేలం నోటీసులను ప్రజలకు సంబంధించిన ఇతర ఉత్తర్వులలోనూ తాలూకా స్థాయిలో అంతకు క్రింది స్థాయిలోని అధికారుల కార్యాలయాలవారు జారీ చేసే నోటీసులలోనూ, పంచాయితి సమితులు గ్రామ పంచాయితులు జారీచేసే టెండర్ నోటీసులలోను తాలూకా స్థాయిలో విద్యుత్ సెక్షన్ అధికారులనుండి వేలం రూపాయల వరకూ వ్యయపరిమితితో కూడిన పనులతోసంబంధంగా జారీచేసే టిప్ టెండర్ నోటీసులలోనూ, రహస్యిలాదు జిల్లాలో తాలూకా స్థాయి, అంతకు క్రింది స్థాయిలోని రెవెన్యూశాఖ కార్యాలయాలవారు ప్రజల అభ్యర్థనలకోసం జారీచేసే నోటీసులలోనూ ఉర్దూ భాషను ఉపయోగిస్తారు

ఏజెన్సీ ప్రాంతాలలో కూలీల కనీస వేతనం పెంచుతూ ఉత్తర్వు

హైదరాబాద్ జూలై 10

ఆంధ్రప్రాంతంలోని విశాఖపట్టణం శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో పనిచేసే కార్మికుల కనీస కూలిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వును జారీ చేసినది

గవర్నర్ సలహాదారు హెచ్ సి సరీన్ నేడు పత్రికా సమావేశంలో ఈవివరాలన్నీ తెలిపారు ఈ ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే కూలికి ఇప్పటి వరకు నెలకు 45 లభించేది ఈ 45 రూపాయలు జీతం ఇచ్చే కూలీలకుయజమాని భోజనంపెట్టడం భోజనం పెట్టే వారికి 30 రూపాయల కూలీ ఇస్తారు

అందువల్ల ప్రభుత్వం ఇప్పుడు భోజనం పెట్టని పక్షంలో పనిమనిషికి నెలకు కనిసం 75 రూపాయలు జీతం ఇవ్వాలని, భోజనం పెట్టే పక్షంలో 50 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆదేశించినది.

జనవాక్యం

నాగపూర్ జిల్లాలో వాగు పొంగి 9మంది గల్లంతు

నాగపూర్, జూలై 10 (పి టి ఐ యు ఎన్ ఐ)

నాగపూర్ జిల్లాలోని రోనేర్ తహసీల్‌లో ఆదివారం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న 9 మంది కార్మికులు గత శనివారం వాగు ఒక వాగులో ఆకస్మికంగా వరదలువచ్చిన కారణంగా కొట్టుకుపోయారు

ఇంతవరకు వీరిలో ముగురి మృతదేహాలు లభించాయి

వరదలు వచ్చినపుడు వారు వాగువద్ద విశ్రాంతి తీసుకుంటున్నట్టు తలిసింది

నర్మద నదిపై గల తాలహాట్ వద్ది వరద నీటిలో మునిగి పోయినందున కొంపాయి. ఆగ్రా మార్గంలో రాక పోకలు నిలిచి పోయినట్లు యు ఎన్ ఐ విలేకరి కాండ్వా నుండి తెలియజేస్తున్నారు

కొచ్చిన్‌లో ఇప్పుడు కూలి 13మందికి గాయాలు

కొచ్చిన్, జూలై 10: కొచ్చిన్ దాని పరిసర ప్రాంతాలలో నిన్న ఉదయం సంభవించిన తుఫానువల మూడు ఇళ్ల అనేక గుడిసెలు కూలిపోయి కనీసం 13 మంది గాయపడినారు

కొబ్బరిచెట్లు కూలిపోయి విద్యుత్ తీగలు, గుడి సెలపైన పడినాయి

ఇళ్ళు కోల్పోయిన కుటుంబాల వారికి కొచ్చిన్ మునిసిపాలిటీ తాత్కాలిక సహాయంకింద వెయ్యి రూపాయలు మంజూరు చేసింది.

కోయంబతూరు, జూలై 10 ఇక్కడ

ధాన్యం వర్తకుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, జూలై 10

ఆంధ్ర ప్రదేశ్ ధాన్యం గింజల వర్తకుల సంఘం సమావేశం ఉస్మాన్‌గంజ్ ధర్మశాలలో జరిగింది శ్రీ సత్యనారాయణ గుప్త అధ్యక్షతవహించారు క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ గుప్త, ఉపాధ్యక్షుడు మోహన్‌లాల్ బ్యాస్, జాయింట్ ఉపాధ్యక్షులు ఓ.కల శ్రీకైలం, ప్రధాన కార్యదర్శి డి నర్సింగరావు, సంయుక్త కార్యదర్శి కె. నాగేశ్వరరావు కోశాధికారి కె ప్రకాశరావు

ప్రకటన

1973 జూలైనుండి 1974 జూన్ వరకు ఒక సంవత్సరము మలక్‌పేట సూపర్ బజార్‌లో చికెన్‌స్టాల్‌కు సీలు వేయండి కాంట్రాక్టు కోరబడుచున్నవి ధరావతు రుసుము రు 800/- తెలియపరచిన చెందరు తిరుగు సంతకం చేసినవారికి 16-7-73 సాయంత్రం 5-00 గంటల్లోగా వేరవలెను ఇతర వివరములకు మేనేజింగ్ డైరెక్టరు కి. ఏ ని సంప్రదించండి

మేనేజింగ్ డైరక్టర్



నవజీవనం నవ్యోత్సాహాన్ని పొందుటకు డాక్టర్ ఎం.బి చౌదరి (గవర్నమెంటు రిజిష్టర్డ్‌తో సంప్రదించండి)

సంప్రదించు సమయాలు: ఉ 8 గంటలనుండి రాత్రి 9గంటల వరకు

రాయల్ డిస్పెన్సరి

వసరంగ్ టాకీస్ ఎదుట

రామబాగ్‌రోడ్ హైదరాబాద్

1.2 లక్ష 3 రూపాయలు మాత్రమే

అడ్వాన్స్ అడ్వాన్స్

అడ్వాన్స్

1, 2 లేదా 3 రూపాయలు పెట్టుబడి పెట్టండి. స్టీలు అల్మైరాలు, సోఫాసెట్, బెడ్, త్రాబ్రిస్టర్లు, రేడియోలు, సైకిళ్ళు, ఫ్యాన్, కుట్టు మిషనులు, ప్రెజర్ కుక్కర్లు, గోడ గడియారములు, వగైరాలవంటి విలువైన వస్తువులను పొందండి:

ప్రతిఒక్క సభ్యునికి అడ్వాన్స్‌గా తెలియజేయబడును.

త్వరపడండి: సభ్యునిగా చేరండి: మరియు అడ్వాన్స్ తెలియని అవకాశములను పొందండి:

స్వయంగా సంప్రదించండి లేదా ఫోను 62908 చేయండి

కంపెనీ అతిథిగారంకూడా తెరవి వుంటుంది.

సహ్యాద్రి శాంతి ఎంటర్ ప్రైసెస్

(గవర్నమెంట్ రిజిస్టర్డు. నం. 1858)

బాగాయతగూడ, యూనివర్సిటీ రోడ్, గాంధీ స్టాట్యూ సమీపంలో.

హైదరాబాదు - 500029 ఆ ప

(Khan & Sons)

జక్కాపూర్‌లో గ్రామీణ రేడియో గోష్ఠి

దుబ్బాక, జూలై 10

దుబ్బాక పంచాయతి సమితిలోని జక్కాపూర్ గ్రామంలో అభ్యుదయ రైతులు, యువజన క్లబ్ సభ్యులు ఉపాధ్యాయుల సంయుక్త సమావేశం ఇటీవల జరిగింది. సర్పంచ్ శ్రీ మల్లారెడి సమావేశానికి అధ్యక్షత వహించారు 20 మంది సభ్యులతో గ్రామీణ రేడియో గోష్ఠిని ఏర్పాటుచేశారు. బ్లాక్ పథకం సంబంధాధికారి శ్రీ రాజశేఖర రావు సమావేశంలో పసంగిస్తూ గ్రామీణ రేడియో గోష్ఠుల ప్రాధాన్యతను గూర్చి హెచ్చరించారు విజయలక్ష్మి నుండి ప్రతి మంగళవార, శుక్రవారాలలో సాయంత్రం 7-20 గంటలకు ప్రసారమయ్యే వివిధ కార్యక్రమాలద్వారా గ్రామస్థులకుముఖ్యంగా రైతులకు కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించారు

తెలుగులో 'యోజన' పత్రిక త్వరలో ప్రచురణ ప్రారంభం

హైదరాబాదు, జూలై 10

కేంద్ర రేడియో సమాచార శాఖ పథకాల సంచిక తెలుగులో, అనేక భారతీయ భాషలలోనూ, ప్రచురిస్తున్న పక్షపత్రిక 'యోజన' త్వరలో హైదరాబాదు నుంచి తెలుగులో వెలువడినున్నది రాష్ట్రస్థాయిలో పంచవర్ష ప్రణాళిక కింద జరుగుతున్న అభివృద్ధి కృషిని ఈ పత్రిక అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది వివిధ రంగాలలో భారతదేశం సాధిస్తున్న అభివృద్ధి గురించికూడా సంపత్రిక చదువరులకు తెలియజేస్తుంది

'యోజన' (తెలుగు) పత్రిక కార్యాలయము హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్స్ రోడ్డులో ఉన్న శ్రీ నికేతన్ (నం. 6-1-6714) లో పనిచెయ్యడం ప్రారంభించింది ఈకార్యాలయం టెలిఫోను నంబరు 36698

ఈపత్రిక సంపాదకవర్గంలో శ్రీ వి కె శాస్త్రి (సంపాదకులు, సీనియర్ విలేకరి) శ్రీ పి రంగనాథరావు సహాయ సంపాదకులు, శ్రీ ఎన్. రామచంద్రరావు (ఉప సంపాదకులు) ఉంటారు

గుంటూరుజిల్లాకు సరిన్ ప్రశంస

గుంటూరు, జూలై 10 పి టి ఐ.

గుంటూరుజిల్లాలో మిరపకాయలు, పొగాకు పుష్కలంగా లభించడమేకాకుండా ఉదారస్వభావులైన దాతలు కూడా అధిక సంఖ్యలో కనిపిస్తారని రాష్ట్రగవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్ అభిప్రాయపడ్డారు

గుంటూరుజిల్లా ఉప్పలపాడు గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూలు నూతన భవనాలను నిన్న ప్రారంభోత్సవంచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన అభిప్రాయాన్ని వెల్లడించారు

వీటి నిర్మాణానికై వ్యయం చేసిన 60వేల రూపాయలలో అధికభాగం ప్రజలనుండి విరాళాల రూపేణా సేకరించారు

పాఠశాల భవనం వెలంతకు నిర్మాణానికై గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య పదివేల రూపాయల విలువైన సామగ్రిని ప్రకటించారు

ఆకాశవాణి

గురువారం 12-7-1973

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 వందేమాతరం 6-04 మంగళ ధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్య గోష్ఠి 6-55 పాడి-మండ 7-04 కార్యక్రమ వివరణ 7-15 సంస్కృతపాఠయం 7-30 వాద్య సంగీతం 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 సంగీత శకలం 8-00 అనిశెట్టి వెంకయ్య వాదనస్వరం 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 11-45 ప్రాథమికోన్నత పాఠశాలకు 12-05 పి కుప్పుస్వామి: వయొలిన్ 12-20 హిందీపాఠం 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-30 పి. కుప్పుస్వామి: వయొలిన్ 1-59 వాతావరణ సూచన 2-10 ప్రసారసమాప్తి.

ప్రసారము 3

సా 5-30 మీరా పన్సే 5-55 సుమధుర సంగీతం 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయవార్తలు ఉర్దూలో 6-25 ప్రసారవిశేషాలు 6-30 గ్రామలక్ష్మి 6-55 సాయంసమయం 7-00 అవగాహనగీతం 7-15 ఇల్లూ వారికి 7-45 చిత్రసీమ 8-00 స్వాతంత్ర్య ఉద్యమంలో కొన్ని ముఖ్యఘట్టాలు 8-15 లలితసంగీతం 8-30 కథలీ ఆహారం 8-45 జానపద గేయాలు 9-30 అఖిల భారత రూపకం 10-00 రసమంజరి 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6-30 వందేమాతరం, మంగళ ధ్వని, 6-40 ఈశ్వరఅల్లా తేరేనామ్ యువవాణి 7-02 కార్యక్రమసూచి 7-05 లలిత సంగీతం 7-20 ప్రసంగం (ఉర్దూ) 7-30 పిల్మిగానే 7-50 యూనివర్సిటీ తత్వశాస్త్రం 8-10 చిత్రసీమ 9-00 మీరా పన్సే 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

మ 1-45 అబ్దుల్ హలీం ఖాన్ సితార్ 2-00 పిల్మిగానే 2-30 ఉత్తర ప్రాథమిక పాఠశాలకు (ఉర్దూ) 2-50 సుగం సంగీత్ 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సాయంసమాచార్ 5-30 కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-40 పిల్మిగానే 7-02 కార్యక్రమ సూచి 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 భారత దర్శిని 7-50 వాతావరణ 8-02 కార్యక్రమ వివరణ 8-05 భజనలు 8-25 అబ్దుల్ హలీం ఖాన్ సితార్ 9-00 పైరంగ్ 9-30 మీరా పన్సే 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

కోదాడ బస్‌స్టాండ్ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట జూలై 10

ఇక్కడికి సమీపంలోని కోదాడలో 2 ఎకరాల స్థలంలో నిర్మించిన ఆర్. టి సి బస్‌స్టాండ్‌ను ఆర్. టి సి చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ ఈ నెల 5వ ప్రారంభోత్సవం చేశారు

రోజూ దాదాపు 140 బస్సులు వచ్చిపోతూ ఉండే ఈ బస్సు స్టాండు నిర్మాణం ఇంత కాలంగా జరగనందుకు ఆయన చింతించారు

ఆర్. టి సి జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రసంగిస్తూ ప్రయాణీకులకు సౌకర్యాలతల్పన విషయంలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కోదాడ బస్‌స్టాండ్ కోదాడ గ్రామం నుండి చాలా దూరాన ఉన్నందున బస్సులు గ్రామంలోనికి వచ్చి వెళ్ళే ఏర్పాటు జరగాలని శ్రీ హుస్సేన్ అలీ కోరారు

శ్రీయుతులు జి సీతారామరెడ్డి శాసన సభ్యుడు శ్రీ జితేంద్రరెడ్డి ఆర్. టి. సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎ వి వేణుగోపాలరావు వక్తృతులు ప్రసంగించారు

ప్రభుత్వ వ్యవస్థలోని అవినీతి నిర్మూలనకు క్రైస్తవ మండలి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 10 (యు ఎన్.ఐ)

రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలోకల అవినీతిని నిర్మూలించవలసినదిగా గవర్నర్‌ను ఆయన సలహాదారు హెచ్.సి. సరీన్‌ను ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ మండలి కోరింది.

ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోతుండటంవల్ల సామాన్య ప్రజలు ప్రభుత్వ సిబ్బందిమధ్య అఖాతం పెరిగిపోతున్నదని ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే అరాజక పరిస్థితి ఏర్పడవచ్చని క్రైస్తవ సంక్షేమ మండలి ప్రభుత్వానికి సూచించింది

క్రైస్తవులు రాష్ట్రవిభజనను కోరారని సమైక్యరాష్ట్రంలో వారికి న్యాయం లభించగలదన్న ఆశలులేవని ఈ మండలి పేర్కొన్నది రాష్ట్రరాజకీయ క్లిష్టతలను పరిష్కరించడానికి మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పేరును సూచించడం ప్రయత్నాలకు ఈ మండలి ఉమ్మడ్డతును ప్రకటించినది ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేసినది.

అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటుకై తమిళనాడు ప్రభుత్వ అభ్యర్థన

ముఖ్య విషయాలపై కేంద్రం సంప్రదించి నిర్ణయాలు గైకొనాలని సూచన

మద్రాసు, జూలై 10 (పిటిఐ)

అంతర్రాష్ట్ర మండలిని నెలకొల్పాలని రక్షణ, విదేశీ వ్యవహారాలు కమ్యూనికేషన్లు, రైల్వేలు కరెన్సీ విషయంలో ఏదయినా చర్యగైకొనేముందు ఈమండలిని తప్పక సంప్రదించాలని తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది

కేంద్రం లేఖలో, ఆర్థిక వ్యవస్థసంబంధమైన చర్యలు గైకొనేముందుకూడా ఈ మండలిని సంప్రదించాలని తమిళనాడు ప్రభుత్వం కోరింది

కేంద్ర రాష్ట్ర సంబంధాలపై పాలనా వ్యవహారాల సంస్కరణల సంఘం నివేదికపై తమ అభిప్రాయాలను వివరిస్తూ పంపిన సమాచారంలో తమిళనాడు ప్రభుత్వం పైవిధంగా పేర్కొన్నది

ఈమండలి ఏర్పాటు విషయంలో పాలనా వ్యవహారాల సంస్కరణల సంఘంతో తమిళనాడు ప్రభుత్వం ఏకీభవించినప్పటికీ అది ఎలా ఉండాలి అన్న అంశంపై మాత్రం విభేదించింది

ప్రధానమంత్రి ఈమండలికి చైర్మన్‌గా ఉండాలని, కేంద్ర హోంశాఖ మంత్రి ఆర్థికమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఐదుగురు జోనల్ ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉండాలని, పాలనా వ్యవహారాల సంస్కరణల సంఘం సూచించింది.

ప్రధాని ఈకమిటి చైర్మన్‌గాఉండాలని ముఖ్యమంత్రులు లేక వారి ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉండాలని తమిళనాడు ప్రభుత్వం కోరుతోంది

రాజ్యాంగంలోని 263 వ నిబంధనను అనుసరించి అంతరరాష్ట్ర మండలిని నియమిస్తే దానివల్ల ఏమి ప్రయోజనం ఉండదని తమిళనాడు ప్రభుత్వం గట్టిగా భావిస్తున్నది

పాలనా వ్యవహారాల సంస్కరణల సిఫార్సులపై తమ అభిప్రాయాలదృష్ట్యా రాష్ట్రాలకు స్వయం పాలనాధికారం సమకూర్చేవిధంగా రాజ్యాంగాన్ని సవరించేందుకు వెంటనే చర్యలు గైకొనవలసిందిగా తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది

రాష్ట్రాలుతూచే అంశాలకు సంబంధించి ప్రస్తుతంఉన్న కేంద్రమంత్రిత్వశాఖలన్నింటినీ కూడా రద్దుచేయాలని తమిళనాడు ప్రభుత్వం అభ్యర్థించింది

గవర్నర్ నియామకం ప్రజాస్వామ్య వ్యవస్థకు పొసగదని తమిళనాడు ప్రభుత్వం అభివర్ణించింది. అందువల్ల గవర్నర్ పదవులను రద్దుచేయాలని కోరింది గవర్నర్‌లను గనుక కొనసాగించాలనుకుంటే రాజ్యాంగంలోని 163 (1) నిబంధన కింద వారికి గల అధికారాలను సవరించాలని తమిళనాడు ప్రభుత్వం సూచించింది

గవర్నర్ ఎప్పుడుకూడా మంత్రిమండలి సలహా పైననే వ్యవహరించాలని ఈ ప్రభుత్వం కోరింది

రాష్ట్రాల వనరుల అవసరాలమేరకే కేంద్రం వనరులు అవసరాలనుకూడా పరిశీలించగల అధికారాలుగల కొత్త ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటుకు, కూడా తమిళనాడు ప్రభుత్వం సూచించింది

కొడంగల్ బాలాజీ దేవాలయ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

అచ్చంపేట జూలై 10

కొడంగల్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవాలు ఇటీవల ఇక్కడ జరిగాయి

శ్రీ నందారం మిడిదొడి నర్సిములు గుప్త ఆధ్వర్యాన అర్చన, అభిషేకం, కళ్యాణం ఇత్యాది కార్యక్రమాలుజరిగాయి సమితి అధ్యక్షుడు శ్రీ కె శ్రీనివాసరెడి అధ్యక్షతన సాహిత్య కార్యక్రమాలు జరిగాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, శాసనసభ్యులు శ్రీయుతులు విజయభాస్కరుడు ఎన్ వెంకటయ్య సూర్యోదయ డిప్యూటి ఇన్స్‌పెక్టర్ శ్రీ కె బస్వనప్ప తదితరులు ప్రసంగించారు

వేంకటేశ్వరస్వామిపై పుస్తకాలు వ్రాసిన జిల్లా కవులు శ్రీయుతులు దామోదర పంతులు, లోదరి గోపాలరావు, ఎం వరదాచార్యులు దోకులి బాలకృష్ణాచారి అన్వర్ కబీర్‌ను ఈసందర్భంగా సన్మానించారు

కొడంగల్‌లోని బాపూజీ బాలానంద సంఘం, మహబూబ్‌నగర్‌లోని నవయువ ఆదర్శబాలబాలికసంఘం ఆధ్వర్యాన సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

గురుమూర్తి నగర్‌లో ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల

హైదరాబాద్, జూలై 10

గురుమూర్తి నగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్ పట్టణ విద్యాశాఖాధికారి శ్రీ కాంప్టన్ రామకృష్ణయ్య ప్రారంభోత్సవం చేశారు. యాత్కర్లబ్ ఆధ్వర్యాన ఈ పాఠశాల ఏర్పాటైనది స్కూళ్ళ అధికారి శ్రీ దేవదానం, సర్పంచ్ శ్రీ కె.ఎమ్ పాండు మొదలైనవారు ఈ సందర్భంగా ప్రసంగించారు.

అంగవైకల్యంకల బాలల సంక్షేమానికై నిధులకు అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

అంగవైకల్యంకల బాలల సంక్షేమం నిమిత్తం ఐదవ ప్రణాళికలో ముప్పదిలక్షల రూపాయలను కేటాయించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రదేశ్ శిశుసంక్షేమమండలి కోరినది

గవర్నర్ సంతోదారు వి కె రావుకు ఈమండలి గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి తిరుమలరావు అందజేసిన మెమొరాండంలో మానసిక లోపంకల, అంగవైకల్యంకల బాలల సంక్షేమం నిమిత్తం మనరాష్ట్రములోకాని దేశం మొత్తంమీద కాని కేటాయిస్తున్న నిధులు స్వల్పమని తెలిపారు

ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి విశాఖపట్టణంలో మానసికలోపంకల అంగవైకల్యంకల బాలలకై రాజీవ్ గాంధీ మనోదేవి హైదరాబాద్ నగరంలో మానసిక లోపంకల బాలల పునరావాస కేంద్రాన్ని ఏర్పాటుచేసినదని హైదరాబాద్ నగరంలోని కేంద్రానికై ఒక లక్ష పదిహేను రికరింగ్ గ్రాంటును మంజూరు చేయాలని డాక్టర్ తిరుమలరావు ప్రభుత్వాన్ని కోరారు

రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో బాలవాడిలను ఏర్పాటుచేయాలని బాలసేవికా శిక్షణ కేంద్రాలను రెండింటిని ఏర్పాటు చేయాలని అందుకు తగిన నిధులను కేటాయించాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

ఐదు సంవత్సరాల డిగ్రీకోర్సుకై హోమియో విద్యార్థుల అభ్యర్థన

హైదరాబాద్ జూలై 10

హోమియోపతిలో ఐదు సంవత్సరాల డిగ్రీకోర్సును ప్రవేశపెటాలని కోరుతూ స్థానిక డాక్టర్ జె సూర్య ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలల విద్యార్థి సంఘ సర్వసభ్య సమావేశంలో ఒకతీర్మానం ఆమోదించారు

హోమియోపతిలో డిప్లొమా పొందిన వారికి ఈ కోర్సులో రెండు సంవత్సరాల పాటు చదివి డిగ్రీపొందడానికి అవకాశం కల్పించాలని లేదా వీరికోసమై రెండు సంవత్సరాల ప్రత్యేక డిగ్రీ కోర్సును పాటించాలని తీర్మానంలో అభ్యర్థించారు ఒకవేళ ప్రభుత్వం దీనికి పూనుకోకపోయినట్టయితే కనీసం ఏదేని ప్రయివేట్ సంస్థకానా అనుమతి నీయాలని కోరారు

హోమియోపతి విద్యార్థులకు హెచ్చు సౌకర్యాల కల్పించాలని, డిప్లొమా హోల్డర్లకు ఉద్యోగావకాశాలు పెంపొందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు

డి హెచ్ ఎం ఎస్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియేట్‌ను కనీస విద్యార్హతగా పరిగణించాలని హోమియోపతి సంస్థలలో ఆరంగంలో శిక్షణ పొందిన వారిని మాత్రమే వివిధ విషయాల బోధనకు నియమించాలని తీర్మానంలో కోరారు

ఈహక్కుల సాధనకై శాంతియుతంగా ఆందోళనసాగించాలనికూడా సమావేశంలో నిర్ణయం గైకొన్నారు

ఈనెల 15నుండి షాలిబండ మహంకాళి దేవాలయ ఉత్సవాలు

హైదరాబాద్, జూలై 10

షాలిబండ హంజాలిలోని శ్రీమాతేశ్వరీ మహంకాళి మందిరం 25వ వార్షికోత్సవాలు ఈనెల 15నుండి 23వ తేదీవరకు జరుగుతాయని మాతేశ్వరీ మహంకాళిదేవాలయ మండలి ఒక ప్రకటనలో తెలియజేసినది.

ఈ కిందివారు మండలి నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎ రఘునందన్ (అధ్యక్షుడు హరిమోహన్ పసాద్, కె సత్యనారాయణ (ఉపాధ్యక్షులు) కె కృష్ణ కార్యదర్శి టి ప్రకాశ్ బి లక్ష్మణరాజు (సహాయ కార్యనిర్వహకులు) ఎ జంగయ్య (కోశాధికారి) పన్వర్‌సింహ, ఎం. గోవిందరావు, ఎన్ నరహరి, కస్తూరి వెంకయ్య పి బాషయ్య, శివరాజు బంగారయ్య, పద్మారావు సి రామ్‌రాజ్, ఎం రాజయ్య డాక్టర్ లక్ష్మీనారాయణ (కార్యనిర్వాహక మండలి సభ్యులు)

ఆల్జీర్స్‌సభలో పాలొనే యుగోస్లావ్ బృందానికి టిటో నాయకత్వం

బెల్గ్రేడ్, జూలై 10 యు ఎస్ పి

వచ్చే సెప్టెంబరులో అల్జీర్స్‌లో జరుగనున్న అలీనరాజ్యాల శిఖరాగ్రసభలో పాలొనే యుగోస్లావియా ప్రతినిధివరానికి అధ్యక్షుడు టిటో నాయకత్వం వహిస్తారు

డిసెంబరులో బ్రెజ్నేవ్ క్యూబా సందర్శన

మాస్కో జూలై 10 యు ఎన్ ఐ)

క్యూబా ప్రధాని కాస్త్రో ఆహ్వానంపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బ్రెజ్నేవ్ వచ్చేడిసెంబరులో కానీ, జనవరిలో కానీ క్యూబా సందర్శించనున్నట్టు టాస్ తెలిపింది

నల్లులా?

శక్తివంతమైన కొత్త టిక్-20

నల్లులను కొల్లలు కొల్లలుగా చంపుతుంది

వాటిని త్వరగా చంపుతుంది

నకిలీ మందుల నుండి జాగ్రత్త పడండి

టాప్ మైనస్ చిహ్నాన్ని చూడండి

ASP/TF/T-9

శ్రీ ప్రసన్న గజానన సేవక్ సమాజ్

షంషీర్‌గంజ్.

(ఆర్ట్స్, సైన్సుకాలేజి ఫర్ వుమన్)

తెలుగుమీడియంలో 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సులో ఎడ్మిషన్‌కు బాలికలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

గ్రూప్‌కాంబినేషన్లు:

(1 సెన్సు
- ఎ లెక్కలు, జనరల్ ఖయాలజీతో ఫిజికల్ సెన్సులు
- (బి) ఫిజికల్ సెన్సు, జనరల్ లెక్కలతో బయాలాజికల్ సెన్సు.

(2) హ్యూమనిటీస్
- (ఎ హిస్టరీ, ఎకనమిక్స్ సివిక్స్,
- (బి కామర్స్, ఎకనమిక్ సివిక్స్
- (సి కామర్స్, ఎకనమిక్స్, జాగ్రఫీ
- (డి) మోడరన్ లాంగ్వేజ్ హిస్టరీ సివిక్స్.
- (ఇ) లెక్కలు, ఎకనమిక్స్, కామర్స్

దరఖాస్తుఫారాలు, ప్రాస్పెక్టస్‌లు రు. 1-50 లు చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును.

సెక్రటరీ

శ్రీ ప్రసన్న గజానన గర్ల్స్ హైస్కూల్,

షంషీర్‌గంజ్ హైదరాబాద్-2 (ఆం ప్ర)

(ఆర్-6867)



తంతి తపాలాశాఖ

సీనియర్ పయనీర్ పి.ఎన్.సి-40/84, 8B2 5 సెం.మీ (188") వీల్‌బేస్ చేసినట్టి టాస్టన్ టాంతో సీలు బాడిన నిర్మించుటకు శ్రీ పి హెచ్ శంకరనారాయణ డైరక్టర్ ఆఫ్ టెలిగ్రాఫ్స్, కాస్టింగ్ కేబుల్ పాకెట్, 10-4-2, మాసాబ్‌టాంక్ హైదరాబాదు-500028 వారికి 2-8-73వ తేదీ సాయంత్రం 4-00 గంటల వరకు టెండరు వేయబడిన టెండరు కోరబడుతున్నవి టెండర్లు అదే రోజున సాయంత్రం 4-30 గంటలకు తెరవబడును

టెండరు ఫారాలు (మార్పుచేర్పు) మరియు వివరాలను రు. 8/-లు ఎకౌంట్స్ ఆఫీసరుకు వారి కార్యాలయంలో చెల్లించి నమూనా కొన్నారీదును చూపించి 20-7-73వ తేదీ మధ్యాహ్నం 2-00 గంటల వరకు పొందవచ్చును.

టూరు 710 (362)/73

మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ కార్యాలయము

తేది 4-7-1973

ఎమ్ ఆర్. నం. సి1/5926/72

ప్రకటన

విషయము:- హైదరాబాదు జిల్లా మున్సిపాల్టీల చట్టం 1956 (తెలంగాణా) సెక్షన్ 276 ప్రకారం 1-4-73 నుండి ఆస్తిపన్ను విధింపు వసూలు-ప్రకటన.

వివరము - (1) జి ఓ ఎం ఎస్ నం 2887 ఎం.ఎ తేది 15-6-73, 2 మహబూబ్‌నగర్ మున్సిపాల్టీకి వారిచేయబడిన 1-8-1971వ తేది గల ప్రకటన నం. సి1 8/70, తేది 1-8-1971

పై తెల్పిన జి ఓ. లో వారిచేయబడిన ప్రకటన ఉత్తర్వులను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ అధీనంలోగల ప్రాంతాలలో ఆస్తిపన్ను విధింపు పద్ధతి మార్పు చేయబడి మరియు ఆంధ్రప్రదేశ్ (జి.వి.) హైదరాబాదు జిల్లా మున్సిపాల్టీల చట్టం 1956 తెలంగాణాకు సంబంధించిన ప్రొవిజన్లకు వికరించినవిధంగాను మరియు దానికి లోబడిన నిబంధనల ప్రకారము 1-4-73 తేది నుండి అమలు జరుపుటకు ఉత్తర్వు నీయబడినది

కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్

మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ

ఉద్యోగ ప్రకటన

హైదరాబాద్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని సరోజినీనాయుడు వనితామహావిద్యాలయంలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ బోధనా శాస్త్రము, కెమిస్ట్రీ, హిస్టరీ, లెక్కలు, ఎకనమిక్స్, పొలిటికల్ సైన్సు, సోషియాలజీ కామర్స్, సంస్కృతంలో పూర్తి సమయం, పార్టు టైమ్ లెక్చరర్ల శాశ్వత ప్రాతిపదికన మహిళా అభ్యర్థినిల నుండి దరఖాస్తులు 28-7-73 తేదీలోపు పంపించాలని అంతకన్నా కోరబడుతున్నవి పూర్తి సమయం లెక్చరర్లకు నెలకు రు: 200-500 అయితే ప్రధమంలో అలవెన్సులతో నెలకు రు. 260/-లు లభిస్తాయి పార్టుటైమ్ లెక్చరర్లకు నెలకు రు: 200/- (మొత్తంగా) చెల్లించబడును లేదా పీరియడ్‌కు రు. 8/-లు యివ్వబడును.

దరఖాస్తుదారు పోస్టు గ్రాడ్యుయేట్లలో 1, లేదా 2వ తరగతి కలిగివుండవలెను. అభ్యర్థినిలు రెండవ తరగతి, ఎమ్ ఎ,ఎమ్ ఎస్ సి. డిగ్రీకలిగినవారు: కనీసం 50%కు తక్కువ లేని మార్కులు కలిగివుండాలి

దరఖాస్తులో ఎమ్ ఎ లేదా ఎమ్ ఎస్ సిలో పొందిన (ప్రిలియస్ మరియు పైనల్ రెండింటిలోను) మార్కుల శాతాలు మరియు పట్టభద్రులే చూపించే సర్టిఫికేట్ కాపీ వుండే యెడల బోధనానుభవం సర్టిఫికేట్ కాపీలు జతపరుచవలెను దరఖాస్తుదారు తమకాపీ దరఖాస్తును జిల్లా విద్యాధికారి, హైదరాబాద్‌సిటికి కూడా పంపవలెను

ప్రిన్సిపాల్

సరోజినీనాయుడు వనితామహావిద్యాలయం.

ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్ హైదరాబాద్-500001

గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్ల కోర్కెలు

ప్రభుత్వం జోక్యానికై విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 10

రాష్ట్రీయ ఐ.ఎన్.టి.యు.సి నాయకుడు ఎన్. వి సత్యనారాయణ ఆధ్యక్షతన నిన్న గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ వర్కర్ల సంఘం కార్యసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కార్మిక నాయకులు జి శ్రీనివాసరావు, ఎ జంగయ్య, వి స్టీవెన్స్ యూసుఫ్‌ఖాన్ ప్రసంగించారు

ఫ్యాక్టరీ మేనేజిమెంట్ వర్కర్లపై కక్ష సాధించుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం నిర్జయించిన కనీస వేతనాలను అమలు పరచాలని కార్మికులు ఇతర కోర్కెలను అంగీకరించాలని, కక్ష సాధింపు విధానాన్ని మానాలని ఈ నాయకులు మేనేజిమెంట్‌ను కోరారు

ఈ ఫ్యాక్టరీ కార్మికుల కోర్కెలను పరిష్కరించడానికి ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలని ఫ్యాక్టరీ వర్కర్ల సంఘం అధ్యక్షుడు ఎస్ ఆర్ మల్లేశ్ కోరారు

ఘనపురం సమితిలో పశుగ్రాస వారోత్సవాలు

ఘనపురం, జూలై 10

పశుగ్రాసం వారోత్సవాల సందర్భంగా మనేపల్లిలో ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనకు వరంగల్‌లోని పశుగణాభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఇస్మాయిల్ ఇబ్రహీం ప్రారంభోత్సవం చేసారు.

ఆ తర్వాతజిల్లాపరిషత్‌లో జరిగినసభకు జాగట్లు సర్పంచు శ్రీ జి పాపయ్య అధ్యక్షతవహించారు డాక్టర్ పి జనార్దనరెడ్డి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ మధుసూదనస్వామి, శ్రీ జనార్దనరావు, శ్రీ మారుమళ్లేశ్వర్యు డాక్టర్ ఇస్మాయిల్ డాక్టర్ ఎ తదితరులు ప్రసంగించారు

అనంతరం శ్రీ ఎ.రం పాపిరెడ్డి వ్యవసాయశాఖ మేటుకరం పశుగ్రాసం మొక్కలు నాటారు

నవ్కల్ గ్రామంలో కూడా ఇలాంటి పథకం ఏర్పాటుచేసారు. డాక్టర్ జనార్దన రెడ్డి, ఆర్ కెదారి శ్రీ జనార్దనరావు తదితరులు ప్రసంగించారు

ఈ వారోత్సవాల సందర్భంగా 70వేల పాకగడ్డి మొక్కలు, 17వేల సంకరజాతి నేపియర్‌గడ్డి మొక్కలను రైతులకు పంచిపెట్టారు ఆవిస సోమంద, రమ్మన్‌అల సందగడ్డి విత్తనాలను శ్రీ ఎం. పి వారి రైతులకు పంచిపెట్టారు

జాగట్లు, రాంపురంలో పశుపోషణ శాలుకు చిత్రప్రదర్శనలు ఏర్పాటుచేసారు.

నగరంలో అస్పృశ్యతా నివారణ ప్రచారం

హైదరాబాద్, జూలై 10

అస్పృశ్యతా నివారణను గురించి ప్రచారం చేయడానికి సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ అధ్వర్యంలో జంటనగరాలలో పలు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు

అస్పృశ్యతా నివారణ అవశ్యకతను వివరించే అంశవిధానాలను కూడా ఆయా సభలు సమావేశాలలో ప్రదర్శిస్తున్నట్టు అస్పృశ్యతా నివారణ చట్టం అమలు కమిటీ కార్యదర్శి వి. బంధారు ఒక పత్రికా ప్రకటనలో నేడు తెలిపారు.

విజయనగర్ కాలనీలో 11వతేదీన ఎర్రం మంజిల్‌కాలనీలో 12న మంక్ పేట కాలనీలో 13న సైదాబాద్ కాలనీలో 14న,సికిందరాబాద్ పికెటులో 16న పంజగుట్టకాలనీలో 17న ఉప్పల్ లో 18న నార్సింగిలో 19న ఈ పథకం అమలుగుతాయి

కేరళలో సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన ఉద్దేశం విరమణ

త్రివేంద్రం జూలై 10 (యు ఎన్. ఐ)

సంస్కృత విశ్వవిద్యాలయాన్ని స్థాపించే ఉద్దేశాన్ని కేరళ మంత్రి వర్గం విరమించినది దానికి బదులుగా సంస్కృతంలోఉన్నత విద్యా సంస్థను ఏర్పరచి సంస్కృత కళాశాల సంస్కృత గ్రంథాలయం విశ్వవిద్యాలయ సంస్కృత శాఖ కార్యకలాపాలమధ్య సమన్వయాన్ని సాధించడానికి సంకల్పించినది ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ ఈసమాచారాన్ని పత్రికా విలేకరులతో తెలిపారు

పరిశోధనా సౌకర్యాలు కల సంస్కృత ఉన్నత విద్యాసంస్థను ఏర్పరచే నిమిత్తం సమగ్రమైన పథకాన్ని సిద్ధం చేయవలసినదిగా విద్యాశాఖను కోరినట్టు ముఖ్య మంత్రి సి. అచ్యుతమీనన్ తెలియ చేశారు

సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపనను గురించి డాక్టర్ సి. కె నారాయణపిళ్లై నివేదికను పరిశీలించిన అనంతరం కేరళ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

మొజాంబిక్‌లో "మైలాయ్" దురంతాన్ని మించిన పాశవిక హత్యాకాండ

లండన్, జూలై 10 (ఎ.పి)

వియత్నాంలో అమెరికన్ సైనికులు మైలాయ్ ముస్సగుచోట్ల జరిగించిన అటవిక హత్యాకాండనుమించిన మారణకాండలను మొజాంబిక్‌లో పోర్చుగీసు కిరాయి సైనికులు సాగించినట్టు తెలిసింది

గతరెండు సంవత్సరాలలోను పోర్చుగీసు సైనికులు ముందుగా పథకం వేసుకుని స్త్రీలు, పిల్లలు అనే విచక్షణ కూడా లేకుండా అనేక గ్రామాలలో అధికసంఖ్యలు యావన్మందిని పాశవికంగా హత్యాకాండకు గురిచేసినట్టు బ్రిటిష్ రోమన్ కాథలిక్ మతాధిపతి పాదరీ అడిన్ హేస్టింగ్స్ నేడక్కడ తెలిపారు

లండన్ టెలిగ్రాఫ్ పత్రికలో రాసిన వ్యాసంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు

పోర్చుగీసు సైనికులు సాగించిన పాశవిక హత్యాకాండలో తనకు తెలిసిన వివరాలు సంఘటన గత డిసెంబర్‌లో మకుంబురా పాంతంలోని విలియాము గ్రామంలో జరిగినదని, 200 శతాబ్దపు వలస దళితులే ఇటువంటి అమానుష సంఘటన కనీవినీ ఎరుగనుని ఆయన చెప్పారు

డిసెంబరి 16వతేదీన పోర్చుగీసు సైనికులు విలియాము గ్రామంపై బాంబులతో దాడిచేసి ఆ గ్రామాన్ని భస్మీపటలం చేసారని ఆతరువాత ఎవరైనా బ్రతకుండా మిగిలివుంటే వారిని నిర్బంధించి తుపాకులతో కాల్చివేసారని ఫాదర్ హేస్టింగ్స్ చెప్పారు. ఈ గ్రామంలో మొత్తం 400 మందినివారు పొట్టనపెట్టుకున్నారని ఆయన చెప్పారు.

మొజాంబిక్ విమోచన కోసం పోరాడుతున్న గెరిలాలను వ్యతిరేకంగా పోర్చుగీసు సైనికులు సాగిస్తున్న యుద్ధంలో, విలియాము గ్రామ సంఘటనవంటి ఉదంతాలు ఎన్నో జరిగాయని ఆయన చెప్పారు

గెరిల్లాల పోరాటం ఉధృతం కావడంతో పోర్చుగీసు సైనికులు మరింత క్రూరంగా తయారవుతున్నారు గెరిల్లాలకు తోడ్పడినారని భావించిన గ్రామాలలోని యావన్మందినీ ముందుగా వేసుకున్న పథకం ప్రకారం సామూహిక హత్యాకాండకు గురిచేస్తున్నారు అని ఆయన వెలడిచేశారు

ఈ ప్రాంతంలో పరదేశులెవరి ప్రవేశానికా అర్హులేనట్టు దొంకకిపోవడం-పల్లె స్థానిక ప్రజలు ఇతర భాషలు మాట్లాడే పోర్చుగీసు వలస తమ భూములకు దర్శనాలను దుర్భరంగా పాగించవచ్చని పోర్చుగీసు దళాలు భావిస్తున్నాయని ఆయన చెప్పారు

అయితే స్పానిష్ మతాధికులు ఈ సంఘటనలపై విస్తృత సమాచారం సేకరించారని మృతులలో అనేక మందిని వీరే ఖననంచేశారని ఫాదర్ హేస్టింగ్స్ తెలిపారు

ఈ మతాధిపతులలో ఇద్దరిని పోర్చుగీసు అధికారులు 15 మాసాల క్రితం అరెస్టు చేసి విచారణ కూడా లేకుండా అలాగే జైళ్లో నిర్బంధించి ఉంచారని ఆయన తెలిపారు

హత్యాకాండపట్ల నిరసన తెలిపి దీనిని ఖండించడం యిత్యాదులకుందున వీరిని నిర్బంధించారని వీరిపేర్లు ఫాదర్ హార్డన్ వెస్ట్రాండెజ్, ఫాదర్ అల్బాన్స్ అని ఆయన వెలడించారు

విలియాము హత్యాకాండ అనంతరం సమాచారం బయటకు పొక్కకుండా ఉండే నిమిత్తం గామీణ ప్రాంతాలలోని అన్ని మతసంస్థల కార్యాలయాలను పోర్చుగీసు ప్రభుత్వం మూసివేయించిందని ఆయన చెప్పారు

విలియాము హత్యాకాండలో ప్రాణాలు కోల్పోయిన 400 మందిలోను కనీసం 110 మంది పేర్లను ఆయన వెల్లడించారు మృతి చెందిన వారిలో పసిపాపలు, పిల్లలు,గర్భిణీస్త్రీలు, వృద్ధులు ఉన్నారని ఆయనతెలిపారు

విలియాము హత్యాకాండను గురించి వివరిస్తూ ఆయన ఈ కుంటివిధంగాతెప్పారు -

"డిసెంబర్ 16వ మధ్యాహ్నం పోర్చుగీసు సైనికులు విలియాము గ్రామంపై బాంబుల వర్షం కురిపించారు అ తరువాత వచ్చి ఆ గ్రామాన్ని చుట్టుముట్టారు

జనాన్ని నిర్బంధించి స్త్రీ పురుషులను వేర్వేరుగా మూలో ఉంచారు ఆ తరువాత అక్కడ నుండి అక్కడికి తీసుకుపోతూ వచ్చి కాల్చివేయడం మొదలుపెట్టారు

తల్లిదగ్గర పాలు తాగుతున్న పసిపాపలను, తలిఒడిని కరచుకున్న చిన్న పిల్లలను నిర్దాక్షిణ్యంగా తలులతో పాటే కాల్చివేసారు

తలి శవం పక్కన రోదిస్తున్న ఒంటి నెలల పసిపాపను పోర్చుగీసు సైనికుడు గాలిమీద ఎత్తి విసిరివేశాడు అందు అలా దేనుంటే అతని తోటి సైనికులు వికటాట్టహాసం చేశారు

మరికొందరు సైనికులు మిగిలివున్న ఇళ్ళకు నిప్పంటించి అందులో తలదాచుకున్న వారిని సజీవదహనం చేసారు

పసిపిల్లలను కాళ్ళతో చెరకర్రొట్టె విసినట్లేసి కొట్టి అమానుషంగా చంపుతూ వాళ్ళు పాశవిక అట్టహాసంతో కేకలువేశారు

ఆ మధ్యనడి రోజు అక్కడకు సమీపంలోఉన్న న్యాండ్‌బాబ్ నదిఒడ్డున అనేక మంది పిల్లల మృతదేహాలు పడి ఉన్నాయి అవన్నీ బందిఖానాగా దెల్లా దెదరుగా పడి ఉన్నాయి అక్కడ ఏ.బరిగిందో తెలుపడానికి ఒక్కరు కూడా బ్రతికి ఒబుట పడలేదు

బ దతా దళాల డైరెక్టరేట్ జనరల్ వంటి అధికారులు కూడా ఈ హత్యాకాండ సమయంలో అక్కడే ఉన్నారు ఒక్కరు కూడా మిగలకుండా అందరినీ చంపండి అని వారు ఉత్తర్వులిచ్చారు

సమ్మె కొనసాగింపునకే ఆంధ్ర ప్రయివేటు కాలేజి టీచర్ల నిర్ణయం

విజయవాడ జూలై 10 (యు ఎన్ ఐ)

గత ఇరవై రోజులుగా జరుగుతున్న సమ్మె కొనసాగించవలసినదని ఆంధ్ర ప్రాంతంలోని అన్నిరంగాల కళాశాలల ఉపాధ్యాయుల సంఘ కేంద్ర సమితి నిర్ణయించింది

గవర్నర్ సలహాదారు సమక్షంలో రెండు గంటలసేపు జరిగిన చర్చలు విఫలమైన అనంతరం సమితి సమావేశమై నిర్ణయించింది

ఇంటి అద్దెలు, ప్రయివేటు ఎయిడెడ్ జీతాలకు పూర్తిగా గ్రాంట్లు నిర్ణయించేవరకు మొదలైన సమస్యలు పరిష్కారమైనవని సంఘ ప్రతినిధి తెప్పారు

చెకస్లోవాకియా, అమెరికా మధ్య వాణిజ్యవిధానాలు

ప్రాగ్ జూలై 10 (ఎ ఎఫ్ పి)

వాణిజ్యరంగంలోను సాంస్కృతిక, సాంకేతికరంగాలలోను కుదుర్చుకునే నిమిత్తం అమెరికా, చెకోస్లోవాకియా ఈవారం అక్కడ అధికారికంగా చర్చలు జరుపుతాయి

అమెరికా విదేశాంగమంత్రి రోజర్స్ చెకోస్లోవాక్ విదేశాంగమంత్రి జోసెఫ్ చ్వెబెక్ నిన్నఇక్కడ చర్చలు జరిపారు

కెమిస్ట్రీఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల కార్యక్రమం ముగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

ఉపాధ్యాయులకు ముఖ్యంగా విజ్ఞాన శాస్త్రాలు బోధించే ఉపాధ్యాయులకు ఘన శ్చరణ తరగతుల అవసరం ఎంతైనా ఉన్నదని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి రామచంద్రన్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రసాయనికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన వేసవి తరగతుల ముగింపు ఉత్సవసందర్భంగా మాట్లాడుతూ శ్రీరామచంద్రన్ పైవిధంగా అన్నారు

బేగంపేటలోని మహిళా కళాశాలలో ఈ తరగతులు జరిగాయి. రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి ఆధ్వర్యాన ఈ తరగతులు జరిగాయి.

తరగతులలో పాల్గొన్న 28 మంది ఉపాధ్యాయులకు డైరెక్టర్ సర్టిఫికేట్లను బహూకరించారు.

28 మంది ఉపాధ్యాయులలోనూ 11 మంది మొదటి ఐదు యోగ్యత శ్రేణులలో శిక్షణ పూర్తి చేసినట్టు తరగతుల డైరెక్టర్ శ్రీ వి గోపాలరావు పత్రికలకు తెలిపారు

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఐ వి రంగపతిరావు, ఈ సందర్భంగా ప్రసరించిన పుస్తకాలను ఆవిష్కరించారు

డిప్యూటీ డైరెక్టర్లు శ్రీ టి వి నారాయణ, శ్రీ ఎ జె సోమసుందరం, జాయింట్ డైరెక్టర్ శ్రీమతి షాజహాన్ బేగం, శ్రీయుతులు కె వి రంగారెడ్డి, జాన్‌సన్ రామకృష్ణయ్య, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ బి సుబ్రహ్మణ్యం, గోవర్ధనరావు ప్రభృతులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు

తరగతులు విజయవంతంగా నిర్వహించడానికి తోడ్పడిన వారికి శ్రీ వి గోపాలరావు ధన్యవాదాలు తెలియ జేసారు

అండమాన్ దీవుల సమీపంలో స్వల్పంగా భూ ప్రకంపనం

న్యూఢిల్లీ, జూలై 10 (యు ఎన్ ఐ)

ఢిల్లీకి 2500 కిలోమీటర్ల దూరంలో గత రాత్రి 9-55 నిముషాలకు అండమాన్‌దీవుల సమీపమున శేంద్రంగా భూమి కంపించినట్టు ఢిల్లీలోని భూకంపనాల పరిశీలనా కేంద్రం తెలుపుతున్నది

రాజ్యసభ మాజీసభ్యుడు నారాయణన్ నాయర్ కాంధర్మం

పాల్ఘాట్, జూలై 10 (యు ఎన్ ఐ)

పమురు కమ్యూనిస్టు నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు అయిన శ్రీ పి దామోదరనాయర్ నేడు ఇక్కడికి సమీపంలోని ఉదుమాలంలోని ఆసుపత్రిలో మరణించారు

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్)

యూనిట్: హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్

రామచంద్రాపురం, హైదరాబాద్-32

టెండరు ప్రకటన

నం హెచ్ పి ఇ పి/ పి ఎం ఆర్/ 6 8/73 తేది 6-7-73

హైదరాబాదు మరియు సికింద్రాబాదు జంటనగరాల నుండి భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థకు లోడింగ్ మరియు అన్‌లోడింగ్‌లో సహాయపడువారిని రవాణా చేయడానికి కొటేషన్లు 27-7-73 న తేది మధ్యాహ్నం 2-00 గంటల వరకు కోరబడుచున్నది కొటేషన్ పంపగా అందరు హెచ్ పి ఇ పి 8/10 ఎ/ 70 కి తెలియ జేయగలరు

జనరల్:-

1. టెండరు డాక్యుమెంటు రేటు 10/- (దాపను కమీషనర్ ఫుల్లను ఎకౌంట్స్ ఆఫీసర్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ యూనిట్ హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్ రామచంద్రాపురం, హైదరాబాదు-32 వారికి కొట్టడం గాని లేదా మనియార్డరు ద్వారా గాని పంపగలరు అమ్మే ఆఖరు తేది 24-7-73 లోగా చెల్లించి మనియార్డరు పార్టీలో ఉంచగలరు నం మరియు పూర్తి పోస్టులు చిరునామాను స్పష్టంగా పేర్కొనాలి

2. టెండరు డాక్యుమెంటు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారాగాని సూపరింటెండెంట్ (డెవలప్‌మెంట్) వారినుండి కార్యాలయం పనిచేయు ఏ రోజునైనా ఉదయం 8-00 నుండి 2-00 గంటలమధ్య మరియు శనివారాలలో ఉదయం 8-00నుండి 12-00 గంటల మధ్యగాని పొందవచ్చును

3. టెండర్లు గడువు తేది 27-7-73 మధ్యాహ్నం 2-00 గంటల్లోగా స్వీకరించబడును అవి అదే రోజున మధ్యాహ్నం 3-00 గంటలకు ఆ సమయంలో హాజరుగావుండే టెండరర్ల సమక్షంలో తెరవబడును

4. పోస్టులు అంస్యానికి బి హెచ్ ఇ ఎల్ భద్రత వహించదు టెండరు డాక్యుమెంటు అందని సందర్భాలలో టెండరరుతో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు

5. ఏ కారణం చూపకుండా ఏ ఆవరునైనా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు బి హెచ్ ఇ. ఎల్ వారికి హక్కుగలదు.

మెటీరియల్స్ మేనేజరు

నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్, 1974

నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షకు లోబడి లెక్కలు, సైన్సు అను కలిపివున్న 8 సంవత్సరాల డిగ్రీకోర్సుకు స్కాలర్‌షిప్‌ల నొసంగుటకు 1974 జనవరి 2వ తేది బుధవారంనాడు భారతదేశంలో ఎన్నుకొనబడిన కేంద్రాలలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రెయినింగ్‌వారు ప్రాథమిక పరీక్షను నిర్వహిస్తారు

నేషనల్ సైన్సు టాలెంట్ సెర్చ్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుండి కనీసం 5 సంవత్సరాలు వరకు గల హోమ్‌సైన్సు, వెటర్నరీ సైన్సులతో అగ్రికల్చరల్ సైన్సులు మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులవారికి కూడా స్కాలర్‌షిప్‌ల నొసంగుటకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి తగినవారిని ఎన్నుకొంటుంది.

మీడియం:— పరీక్ష ఇంగ్లీషులోకాని లేదా ఏ గుర్తింపబడిన ప్రాంతీయభాషలో నైన ఉంటుంది

విలువ మరియు గడువు:— స్కాలర్‌షిప్పులు డిగ్రీకోర్సుకాలానికి నెలకు రు. 150/- లు ఉంటుంది. మరియు ఉన్నత స్థాయిలో దీనివిలువ పెరుగుతుంది ఇవి బేసిక్ సైన్సులు మరియు లెక్కలులో పూర్తి కోర్సు గడువువరకు ఉంటాయి. మరియు కొన్ని సందర్భాలలో సరిపోయి డైరెక్టరేట్ స్థాయివరకు పొడిగింపబడతాయి.

అర్హత:— హయ్యర్ సెకండరీ లేదా మల్టిపర్పస్ స్కూల్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు

* ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం విద్యార్థులు (ఉత్తర ప్రదేశ్‌లో వలె).
* బొంబాయిలో వలె మొదటి సంవత్సరము
* ప్రీ-డిగ్రీ రెండవ సంవత్సరం (కేరళలోవలె).
* పి.యు.సి. రెండవ సంవత్సరము (మైసూరులోవలె).
* ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్ష ఆఖరి సంవత్సరము మరియు,

* పి యు సి లేదా పై చెప్పిన కోర్సులలో బేసిక్/అగ్రికల్చరల్ సైన్సులలో అడ్మిషన్‌కై అర్హత నిచ్చే ఏ ఇతర సమానమైన పరీక్ష తదితర రెగ్యులర్ విద్యార్థులు హాజరవవచ్చును. అయితే వారు గత సంవత్సరిక పరీక్షలలో సైన్సు సబ్జెక్టులలో కనీసం 55% మార్కులను పొందివుండాలి

దరఖాస్తుపారాలు:— కావలసిన సంఖ్యలో దరఖాస్తు పారాలను పంపిన అధికారికి తమ అభ్యర్థనలను 31-7-73వ తేదీలోగా పంపినవారికి ఉచితంగా పంపుతారు అభ్యర్థులు కూడా దిగువ చెల్లిన చిరునామాకు 1973 ఆగస్టు 31వ తేదీలోగా (1) 'ఎన్.సి ఇ ఆర్ టి' న్యూఢిల్లీకి చెల్లించుచున్నట్టు రు 1/- కాని ఇండియన్‌పోస్టలు అర్థరు (2) స్వంత చిరునామా గల రు 1-80 విలువగల పోస్టలు సాంపులుతోడిచిన కవరును (28 సెం.మీ X 13 సెం మీ) పంపి పొందవచ్చును అదే అభ్యర్థినులు రిజిస్టర్డు పోస్టులోగాని (కవరుపై ఎన్ఎన్‌టిఎస్ దరఖాస్తుపారాని కై అభ్యర్థనని పేర్కొనాలి) లేదా స్వయంగా గాని లేదా అధికారమెసెంజరు ద్వారా గాని పంపవలెను

ఆఖరు తేది :—

దరఖాస్తులు ఆయా పరీక్ష కేంద్రంనకు సంబంధించిన సూపరింటెండెంటికి 15-9-1973వ తేదీలోగా స్వీకరింపబడును అప్పుడు వారు అర్హులను అడ్మిషన్ కోర్సుల నొసంగెదరు కావలసిన సమాచారము మరియు రాష్ట్ర/జిల్లాలకు చెందిన పరీక్ష కేంద్రాల జాబితాలు దరఖాస్తుపారం వెంట పంపబడును.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రైనింగ్,
(ఎన్ ఎస్ టి.ఎన్ స్కీమ్)
శ్రీఅరుబిందో మార్గ్,
న్యూఢిల్లీ-16

DAVP-750(8)/73

భాషా గ్రంథాలయాల అభివృద్ధికై రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

భారతీయభాషా గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని రాష్ట్రగవర్నర్ శ్రీ బండూ భాయ్‌దేశాయ్ నేడు తెలిపారు

పాశ్చాత్యవిద్యావిధానంవల్ల మనమంతా కూడా మన భాషా గ్రంథాలకంటె ఇంగ్లీషు గ్రంథాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటాం అయితే నిజానికి మనభాషా గ్రంథాలకే ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని ఆయన టాగోర్ ఆడిటోరియంలో భారతీయ గ్రంథాలయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు

విద్యాభ్యాసకోసం తొలదన భాషగా ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యత ఇవ్వాలి గాబట్టి గ్రంథాలయాలలో భాషా గ్రంథాలను ఎక్కువగాసమకూర్చాలని శ్రీదేశాయ్ అన్నారు

ప్రాంతీయ భాషల తరువాత జాతీయ సమైక్యతా భాషగా హిందీకి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు

గ్రామాలనుండి రాష్ట్ర రాజధానులు, కేంద్రం వరకు వివిధ స్థాయిలో లైబ్రరీలు ఏర్పాటు చేయడానికి కేంద్ర రాష్ట్రాలు కానూనులు చేయాలని ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు

వివిధ యూనిట్టుమధ్య పరస్పరసమన్వయం ఉండాలంటే ఇటువంటి వ్యవస్థ అవసరమని ఆయన పేర్కొన్నారు

విద్యారంగాన్ని సమర్థవంతం చేయాలంటే లైబ్రరిసర్వీసులు సమగ్ర జాతీయ వ్యవస్థ అవసరమనేది నిర్వివాదమనిఆయన చెప్పారు

దేశమంతటా అధికసంఖ్యలో ప్రభుత్వ గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అత్యంతావశ్యకమని ప్రొఫెసర్ ఎస్. ఖలీరుద్దీన్ అన్నారు

కోటి జనాభా మాత్రమేగల హంగేరీ వంటి చిన్నదేశంలో 6,206 ప్రభుత్వ గ్రంథాలయాలున్నాయని 56కోట్ల జనాభాగల మన దేశంలో 1210 మాత్రమే పబ్లిక్ గ్రంథాలయాలున్నాయని ఆయన చెప్పారు

అమీన్ నిర్బంధించిన అమెరికా శాంతిదళం సభ్యుల విడుదల

నైరోబి జూలై 10 (యు పి.ఐ)

ఉగాండా అధ్యక్షుడు అమిన్ మూడు రోజులపాటు నిర్బంధించిన 114 మంది అమెరికన్ శాంతిదళం సభ్యులు నిన్న ఎంటెబెనుండి జైరేకు బయలుదేరివెళ్ళారు "వీరు బురుండిద్వారా రవాండాకు వెడుతున్న కిరాయి సైనికులని భావించి" వీరు వెడుతున్న విమానాన్ని అమిన్ నిర్బంధించారు

అయితే వీరు తమ దేశంలో పనిచేయడానికి వస్తున్నవారని జైరే అధ్యక్షుడు మొబుటు సందేశం పంపిన అనంతరం అమిన్ వీరిని విడుదల చేసారు

నేపాల్ ప్రభుత్వ వివిధ కార్యాలయాలు ఇతరభవనాలకు మార్పు

సింగ్‌దర్బార్ అగ్ని ప్రమాద విచారణకు కమిషన్ ఏర్పాటు

ఖాట్మండు జూలై 10 (యు ఎన్ ఐ)

నేపాల్ సెంటల్ సెక్రెటేరియెట్‌లోని సింగ్‌దర్బార్‌లో నిన్న రాత్రి జరిగిన అగ్నిప్రమాదంపట్ల మంత్రివర్గ సమావేశపు గదికి వాణిజ్య పరిశ్రమలు కస్టమ్స్ ఎక్సైజు ఆర్థికశాఖల కార్యాలయాలకు అధిక నష్టం కలిగినది విలాయతీ బైకత్‌పురిగే సెక్రెటేరియెట్ భవనం ముందు భాగానికి ఎట్టి నష్టం కలుగలేదు

ఈఅగ్ని ప్రమాదంలో కలిగిన ప్రేలుడు వల్ల వివిధ రికార్డులు పత్రాలు మైళ్ళ దూరంలో దెల్లాదెదురుగా పడిపోయినవి

నేపాల్ ప్రభుత్వం ఈ అగ్ని ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి హోంశాఖ కార్యదర్శి షేర్ బహదూర్ పాకి అధ్యక్షతన ఏకసభ్య కమిష

అంజలి

రోజూ ఉదయం 10-30 గంటలకు

మహమ్మద్ బిన్ తుగ్లక్

నాగభూషణం, రమాప్రభ

27వ సంయుక్త వారం



విజయలక్ష్మి

అమీర్ పేట

రోజూ 2 ఆటలు 6-00 9-30 గం.

రేపటి నుండి:

సాగర్-హైదరాబాద్

31వ సంయుక్త వారం

అమర్-చిలకలగూడ

రోజూ 3 ఆటలు

12-15, 6-15 9-30

కమల్

కామారెడ్డి

వేణుగోపాల్-ప్యాంత

ముఖ్యగమనిక:- ప్రతిరోజూ అన్ని ఆటలు కరెంటుతో నిమిత్తములేకుండ జనరేటరు సహాయముతో ప్రదర్శింపబడును

-శ్రీతారకరామా రిలీజ్

31వ సంయుక్త వారం

జగపతి ఆర్ట్ పిక్చర్స్

బంగారు బాబు

ఈస్టుమన్‌కలర్

జగత్-సైదాబాద్

రోజూ 3 ఆటలు 11-30 6-15 9-30

రామేశ్వర్ జవహర్

మీర్‌పేట జగిత్యాల

రోజూ 2 ఆటలు: 6-15 9-30

అన్నపూర్ణ రిలీజ్

23వ సంయుక్త వారం



రోజూ 2-30, 6-00, 9-30

బసంత్

భాస్కర్-నలొండ

నాగేశ్వర్ ఉదయభాను

కొత్తగూడెం

సుధ-లాలీబండ

నేడు, రేపు

ఉదయం 11-30 గం.

2వ వారం

దేవదాసు

తా: ఎ. నాగేశ్వరరావు సావిత్రి, జమున

ఎస్. వి. రంగారావు ఆర్. నాగేశ్వరరావు

BALAJI CHITRA MANDIR (CINEMA)

నేడు, రేపు

ఉదయం 11-30 గంటలకు

అఖండుడు

తా: కృష్ణ భారతి ప్రభాకరరెడ్డి

రాజబాబు రమాప్రభ

అప్సర-లాల్‌దర్వాజ

నేడే చూడండి

ఉదయం 11-00 గంటలకు

నాహిని తారి

బంగారు పంజరం

తా: శోభన్‌బాబు వాణిశ్రీ త్యాగరాజు, లేట రాజ

రహత్

నేడు, రేపు

ఉదయం 10 30 గంటలకు

ఆదిపరాశక్తి

(కలర్)

తా: జయంతి, వాణిశ్రీ పద్మిని రాజశ్రీ,

ఎస్. వి. రంగారావు, నగేష్

శ్రీంకు ప్రత్యేక తంగత 50 పై.

నేడే చూడండి

బాలభారతం

అంజలి, ఎస్. వి. రంగారావు నందకళ

కాంతారావు, జయశ్రీ టి

శారదాటాకీస్

సరూర్‌నగర్

రోజూ 2 ఆటలు: 6-00, 9-30

కృష్ణ సమర్పించు జయ పదాపిక్చర్స్

పండంటి కాపురం

(ఈస్టుమన్‌కలర్)

త్వరలో

స్వామి-నసత్‌నగర్

నేడే చూడండి

ఎన్. ఎ. టి వారి:

ఉమ్మడి కుటుంబం

తా: ఎన్. టి. రామారావు కృష్ణకుమారి

సావిత్రి, ఎల్ విజయలక్ష్మి, వాణిశ్రీ

అప్సర-(లాల్‌దర్వాజ)

రోజూ 2 ఆటలు: 6-00, 9-30

నేడే చూడండి

ఎన్. టి. ఆర్ ఎస్టేట్స్

కోడలు దిద్దిన కాపురం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి,

వాణిశ్రీ, జగ్గయ్య, నాగభూషణం.

సాగర్-హైదరాబాద్

రోజూ 3ఆటలు: 11-00 6-00 9-30గం.

7వ సంయుక్త వారం



రోజూ 2-30, 6-00, 9-30

సుదర్శన్ చిత్రాజి

శ్రీరామా ప్రభాత్ భారత్

పరంగల్ ఖమ్మం మహబూబ్‌నగర్

అశోక్-నిజామాబాద్

పి ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

Prabhat

రోజూ ఉదయం 11-30 గంటలకు

మొదటిసారిగా ఉదయం ఆటలలో

జూలై 11, 12 తేదీలలో

నాగపంచమి

అంజలి, కన్నాంబ, నాగయ్య

ఎన్. వరలక్ష్మి, బుచ్చిలింగమజీ

బసంత్

రోజూ ఉదయం 11-15 గంటలకు

శ్రీకృష్ణ విజయం

ఎన్. టి. రామారావు జయలలిత

ఎస్. వి. రంగారావు హేమామాలిని

13వ సంయుక్త వారం

పద్మావతి మహిమ

జంజీర్

ఈస్టుమన్‌కలర్

అమితాబ్‌బచ్చన్ జయబాదురి అజిత్ గుండు

పాణి కిషోర్ ప్రకాష్

రోజూ 3-15, 6-30 9-30

విజయ

డ్రీమ్‌లాండ్

నూతన పొజకరు మరియు సౌండ్

సిస్టమ్‌తో అమర్చబడినది

రోజూ 6-30 9-30

రేపే ప్రారంభం

"లోఫర్"

ఈస్టుమన్‌కలర్)

దర్శకుడు. ముంతాజ్

అంతరోజు: ది బ్రేస్-రాజ్‌కన్నా

6వ సంయుక్త వారం

కింగ్ ప్రొడక్షన్స్

అప్పహాని

ఈస్టుమన్ కలర్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

సుందర్‌కుమార్ నిరాశ్రయవర్కర్,

పద్మనాభన్ కామెడీకింగ్ బిందు

రోజూ 3-30, 6-30 9-30

లత ప్యారడైజ్

—సంజీవ్ ఫిలిమ్స్ రిలీజ్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తోంది

కుందన్ థియేటర్

అనోఖి అదా

ఈస్టుమన్ కలర్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రేపటి నుండి

నవరంగ్

రోజూ 3-15 6-30, 9-30

ఆశా

3-00 6-30 9-30

సైకాలైన్

సంగం సంగీత్

రోజూ 3-30, 6-30 9-30

రషీద్ మెహతా అండ్ కంపెనీ రిలీజ్

వేలాది ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది!

శక్తి పిక్చర్స్

అనురాగ్

ఈస్టుమన్‌కలర్

సంగీతం: ఎస్. డి. బర్మన్

అశోక్‌కుమార్ వినోద్ మెహ్రా

మౌసమ్ చటర్జీ, మాస్టర్ సత్యజిత్, నూతన్

రాజేష్‌ఖన్నా

దిల్‌షాద్ శ్యామ్

సుధ

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్: ఉ: 11-00 నుండి

5-00 గంటల మరియు ఆటల వేళల్లో

మినర్వా

నేటి నుండి 15 ఆదివారం వరకు

రోజూ 3 ఆటలు:

12-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ ఆటల వేళల్లో కలదు

దిల్‌షాద్ వద్ద శ్రీంకు ప్రత్యేక బుకింగ్ గలదు.

-దిల్‌షాద్ రిలీజ్

మితవాదులదాడి దృష్ట్యా 'బూర్జువా నాయకత్వం' రాజీపడకుండా ఉద్యమం

మితవాదకమ్యూనిస్టుపార్టీకి రాజశేఖరరెడ్డి పిలుపు

హైదరాబాద్, జూలై 10 (యు.ఎన్.ఐ.పి.టి.ఐ)

గత జనరల్ ఎన్నికల బాటతో పోల్చుకుని చూస్తే ఇందిరాగాంధీకి కంపకు పడ్డ ధోరణి, కాంగ్రెస్‌పార్టీకి కలపబడుతూ పోతున్నాయనీ ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాలు దానికి దాఖలా అనీ మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ఎన్. రాజశేఖరరెడ్డి అన్నారు.

పార్టీ రాష్ట్ర సమితి సమావేశాలలో నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. ఆ సమావేశాలు మూడు రోజుల పాటు జరుగుతాయి.

మితవాద అభివృద్ధి నిరోధకుల ఎదురుదాడులను తట్టుకోగల స్థితిలో కాంగ్రెస్ లేదనీ 'అందువల్ల బూర్జువా నాయకత్వం రాజీ విధానాన్ని అనుసరిస్తుందని' అభిప్రాయ పడుతున్నానని, అటువంటి విధానానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పోరాటం జరపాలని ఆయన చెప్పారు.

రాష్ట్ర విధానసభలో సిబ్బంది ఉన్నప్పటికీ అంతర్గత విభేదాల వల్ల ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అస్థిరతగా ఉన్నాయని ఆయన అన్నారు. జనరల్ ఎన్నికల తరవాత మితవాద అభివృద్ధినిరోధక శక్తులు కాంగ్రెస్‌లో ప్రవేశించాయి. గోదుమ బోర్డు వ్యాపార స్వీకరణ విధానం వల్ల సభ్యులకు చేకూరకుండా దోపాం డసినవారిలో మంత్రులు, శాసన సభ్యులు, అధికారులు, దళారులు, వ్యాపారులు ఉన్నారని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలను, నిరుద్యోగానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నడిపాలనీ, వామపక్ష ప్రజాస్వామిక శక్తులను ఆ పోరాటాలలోకి సమీకరించుకోవాలనీ ఆయన సూచించారు.

వామపక్ష విధానాలపై ప్రభుత్వం మొగ్గుచూపేటు ఒత్తిడి తెచ్చేట్టుగా ఆ పోరాటము నడపాలని ఆయన సూచించారు.

అంతర్జాతీయ రంగంలో గత రెండు సంవత్సరాల ఘటనలను ప్రస్తావిస్తూ పశ్చిమ జర్మనీతో పోలెండ్ రష్యాల ఒప్పందాలు సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ అమెరికా సందర్శన అణ్వస్త్ర యుద్ధ నివారణ ఆయుధ నిల్వల తగ్గింపుపై ఒప్పందాలు మొదలైన వాటివల్ల పచ్చన్న యుద్ధ వాతావరణం సమసి పోతుందని ఆయన చెప్పారు.

జనసంఘ్ ఆర్.ఎస్.ఎస్‌లు తమ కార్యకర్తలను సాయుధపోలీసుదళాలలో చేర్చి, ఉత్తరప్రదేశ్‌లో తరుగుబాటు జరిపిస్తామని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్ విషయంలో కలగబోతున్న పరిస్థితిని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ దద్దంమొదలైన వాటిని అవకాశంగా తీసుకుని మరోవైపు మతోన్మాద ముస్లిం నాయకులు ముస్లిమేతరులను సమీకరించుకోవడానికి యత్నిస్తున్నారని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

కేంద్రమంత్రి మోహన్‌కుమార మంగళం ఎ.ఐ.టి.యు.సి. నాయకుడు సరిపోలూంబా కమ్యూనిస్ట్ పార్టీకి రాసిన పారమిటు సభ్యుడు కె. బాలదండాయుధం ఇటీవల విమాన ప్రమాదంలో మృతిచెందడం పట్ల సంతాపం ప్రకటిస్తూ అంతకుముందు సమితి తీర్మానం ఆమోదించింది.

రాష్ట్రపతి గిరితో చౌక్కారావు సిద్దారెడ్డి చర్చలు

న్యూఢిల్లీ జూలై 10 (యు ఎన్.ఐ)

తెలంగాణా నాయకులు శ్రీయుతులు చౌక్కారావు సిద్దారెడ్డి నిన్న మధ్యాహ్నం ఇక్కడ రాష్ట్రపతి వి. వి. గిరితో సమావేశమైనారు.

1100 బస్తాల సిమెంట్ స్వాధీనం

నిఘావిభాగం చర్య

హైదరాబాద్ జూలై 10 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్ సిమెంటు పంపిణీ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకుగాను నిఘావిభాగం రాష్ట్రంతో ఏడుగురు వ్యక్తులను అరెస్టుచేసింది. 1100 సంచుల సిమెంటును ఈ విభాగం స్వాధీనం చేసుకున్నది.

సుమారు 14లక్షల 60వేల రూపాయల విలువజేసే 9400కిలోల ఆహారధాన్యాలను ఇతర అత్యవసర వస్తువులను కూడా నిఘావిభాగం జూలైలో జరిపిన అనేక దాడులలో స్వాధీనం చేసుకున్నదని సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ తెలిపారు.

ఈ సందర్భంలో 116మంది దొంగ రవాణాదారులను అరెస్టుచేసారని 16లక్షల 20వేల రూపాయల విలువజేసే వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు.

నాగార్జున సాగర్‌వద్ద పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూలై 10

గవర్నర్‌కు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ గౌరవనిమిత్తం నాగార్జునసాగర్ వెళ్ళారు.

నల్గొండ, గుంటూరు జిల్లాకలెక్టర్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు, సానిక శాసనసభ్యులు శ్రీ నిమ్మల రాములుతో సహా పలువురు అధికారులు, ఆదికారులు విజయవిహార్ గెస్టుహౌస్ వద్ద ఆయనకు స్వాగతం చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ ఎన్ రాములు, పిలుకురిలోని "జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ" సహా విజయపురిలోని ఉద్యోగుల సంఘాలు శ్రీ సరీన్‌కు వినతి పత్రాలు యిచ్చారు.

నాగార్జునసాగర్‌డామ్‌వద్ద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయు కార్యక్రమమును వెంటనే తిరిగి ప్రారంభించి, విద్యుచ్ఛక్తి కొంత నిరుద్యోగసమస్య నిర్మూలనకు దోహదం చేయుమని వినతిపత్రంలో శ్రీ నిమ్మల రాములు కోరారు.

దాదాపు 30వేల జనాభాకలిగినదక్కని భవనములతో రమణీయంగా నిర్మించబడిన "విజయపురి" పట్టణపరిసర ప్రాంతములలో ప్రభుత్వము కొన్ని పరిశ్రమలను నెలకొల్పి, యిచ్చటనున్న స్వభావసిద్ధమైన నీటిసౌకర్యము ప్రభుత్వపు వర్క్‌షాపులను భవనములను ఉపయోగించుకొనవలయునని ఆయన కోరినారు.

ప్రస్తుత ఆలోచనలో ఉన్న ఎ.పి.యస్. ఆర్.టి.సి. బాడీబిల్డింగ్ యూనిట్‌ను, వనస్పతి ఫ్యాక్టరీ, గ్లాసు ఫ్యాక్టరీ, రైరు రిఫైనింగ్ ఫ్యాక్టరీలను సాధ్యమైనంత త్వరలో ఇక్కడ నెలకొల్పామని వినతి పత్రంలో శ్రీ ఎన్ రాములు సూచించారు.

గెజిటెడ్ జూనియర్ యింజనీర్లు యిచ్చిన వినతి పత్రానికి శ్రీ సరీన్ సమాధానము చెపుతూ నాన్‌గెజిటెడ్ జూనియర్ యింజనీరుకువలె ఉద్యోగ హోదాను తగ్గించుకొనిన యెడల, యిటీవల జరిగిన సమ్మె కాలమునకు నాన్‌గజిటెడ్ జూనియర్ యింజనీరుకు కల్పించిన సౌకర్యములు వారికూడ వెంటనే అమలుపరచుటకు ఉత్తర్వులు జారీచేయగలనని చెప్పారు.

ఆంధ్ర ఎన్. జి. ఓలు యిచ్చిన వినతి పత్రంలో విజయపురిలో పనిచేసున్న ఉద్యోగులకు నిర్మాణ రత్నం మలేరియా అలవెన్సు యివ్వాలని సంపారీ ఉద్యోగుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని మంజూరయిన సెకండరీ గ్రేడ్ పోస్టులను అమలుపరచాలని కొన్ని ఆఫీసులను దక్షిణ విజయవాడకి తరలించాలని కోరారు.

ఉపాధ్యాయులు యిచ్చిన వినతిపత్రంలో నాగార్జునసాగరు డామ్ దగ్గర 15 సంవత్సరముల నుండి చెంపారిగా ఉంటున్న సుమారు వందమంది ఉపాధ్యాయుల సర్వీసును పర్మనెంట్ చేయాలని, యిటీవల జరిగిన సమ్మె కాలాన్ని "డ్యూటీ"గా గాని, లేక "స్పెషల్ లీవు" క్రిందగాని పరిగణించాలని కోరారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ

10-7-1973

తెల్ల జొన్నలు	155-00	160-00
పచ్చ	128-00	180-00
పసుపు	450-00	480-00
కందులు	175-00	180-00
ఎర్ర కందులు చిన్నవి	150-00	160-00
పెసలు	200-00	280-00
మినుములు	190-00	200-00
శనగలు	190-00	192-00
ఉలవలు	133-00	135-00
తల్లమ	150-00	240-00
సజ్జలు	130-00	135-00
తడలు	119-00	120-00
మక్కజొన్నలు	132-00	135-00
మిర్చి	340-00	425-00
చింతపండు	350-00	415-00
ఎల్లిగడ్డ	250-00	235-00
ఉల్లిగడ్డ	60-00	80-00
శనుములు	242-00	244-00
నువ్వులు	350-00	400-00
ఆముదాలు	260-00	261-00
పెద్ద కందిపప్పు	248-00	250-00
చిన్న కందిపప్పు	225-00	230-00
మినపపప్పు	275-00	276-00
పెసరపప్పు	290-00	310-00
శనగపప్పు	214-00	215-00
పిరికపప్పు	210-00	215-00
పనియాలు	250-00	260-00
ఇలాతబాయి	260-00	270-00

అమెరికానుండి తిరిగి సైనిక సహాయం సాధ్యమే

పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో ఆశాభావం

రావల్పిండి జూలై 10 (రాయిటర్)

సైనిక సహాయ పునరుద్ధరణకు అమెరికాను ఒప్పించవచ్చని పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో ఆశాభావం ప్రకటించారు.

ఈ విషయంలో కొంత అభివృద్ధి ఉండవచ్చని గతశనివారంనాడు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ప్రస్తుత ఒడంబడిక ప్రకారం సైన్యానికి కావలసిన పరికరాలను అమెరికా సరఫరా చేయవలసి ఉన్నదనీ, అయితే ఈ విషయంలో అభివృద్ధి కలిగించకపోయినా అమెరికా పాకిస్తాన్‌లమధ్య సంబంధాలకు భంగం కలిగించుకోబోదని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌లో ఆధునిక విత్తనాల పరిశ్రమకు 75 లక్షల డాలర్ల రుణం

న్యూఢిల్లీ, జూలై 10 (యు ఎన్ ఐ)

ఎక్కువ మోతాదు ఇచ్చే మేలిరకం విత్తనాలను సాలీనా 12 వేల టన్నులు పండించే సమితం బంగ్లాదేశ్ ప్రయత్నాలకు అనుబంధంగాకల అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ 75 లక్షల డాలర్ల రుణాన్ని ఇస్తున్నది.

ఈ ఆధునిక విత్తనాల పరిశోధనను ఏర్పరచడం 1978వరకు పూర్తవుతుంది. ఇది సాలీనా నాలుగులక్షల టన్నుల గోధుమను ఉత్పత్తి చేయడానికి ఆధారంగా ఎటా 2 కోట్ల 60 లక్షల డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపుచేసుకొనడానికి తోడ్పడుతుంది.

ఈ పథకం ద్వారా బంగ్లాదేశ్ వ్యవసాయ అభివృద్ధి కార్పొరేషన్ 17 వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధిపరచి వాటిలో మేలిరకం విత్తనాలను పండించుతారు. బంగ్లాదేశ్‌లోని ఐదు ప్రాంతాలలో రెండువేల హెక్టార్లలో కాంట్రాక్టు పద్ధతిపై విత్తనాలను ఉత్పత్తిచేసే స్కీములను చేపట్టుతారు. విత్తనాల నాణ్యతనుబట్టి వర్గీకరించే అథారిటీనీ ఏర్పాటుచేస్తారు.

ఈ పథకంపై మొత్తం ఒకకోటి ఆరు లక్షల డాలర్లు ఖర్చు అవుతాయి.

బంగ్లాదేశ్‌లో రహదారుల అభివృద్ధి పథకానికిగాను రెండుకోట్ల 60లక్షలడాలర్ల రుణాన్నికూడా మంజూరుచేసినది.

మీనాక్షి

ప్రప్రథమంగా ఉదయం ఆటలు

నేడు రేపు

రోజూ ఉ॥ 11-15 గంటలకు

చిక్కుడు దొరకడు

(పరిశోధక పింటు (తెలుగు)

తా: యన్ టి రామారావు, కాంతారావు

జయలలిత, కృష్ణకుమారి

ఎయిర్‌కూలర్ సౌకర్యం కలదు

స్త్రీలకు పరిమిత ప్రత్యేక సౌకర్యం కలదు

60 పైసలు.

17వ సంయుక్త వారం

యర్రమిల్లి జంగయ్య రాసిన

తెరకెక్కిన

మల్లమ్మకథ

జ్యోతిచిత్ర మీనాక్షి అక్కినేని సంజీవి

సాంకేతికులు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ లక్ష్మి ఎడిటింగ్ కరిష్

రీగల్-భద్రతాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నరసింహ-నాగార్జునసాగర్

గమనిక: ప్రతి రోజూ 3 ఆటలు కరెంటుతో నిమిత్తము లేకుండా జనరేటరు సహాయముతో ప్రదర్శింపబడును

ఆఖరి 3 రోజులు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దీపక్ సత్య-అత్వాల్

దుర్గ-వరంగల్ రోజ్-కరీంనగర్

అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ కలదు

ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 6-00 గంటలు

13-7-73వ తేదీ శుక్రవారం మ॥ 12-00 గం. విడుదల

డూండీ సమర్పించు

భారత ఇంటర్నేషనల్ (మద్రాస్)

"కీమత్"

ఈస్టుమన్ కలర్

(రివైజ్డ్) (ఎ)

నిర్మాత పి. మల్లికార్జునరావు

దర్శకుడు రవినగాయిచ్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

దర్శకుడు. రేఖా, ప్రేమ్‌చోప్రా

రాజేంద్రనాథ్, జయశ్రీ టి. పద్మప్రియా, రంజిత

15వ తేదీ శుక్రవారం నుండి 15వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:

12-00, 3-15, 6-30, 9-30

రామకృష్ణ 35 ఎం ఎం స్కైలైన్ ఆశా సంగీత్

హైదరాబాద్ శ్యామ్‌నగర్ థియేటర్ క్లబ్ సహకార్యార్థం రేపు రాత్రి 9-30 గంటలకు

స్కైలైన్‌లో గొప్ప థ్రిల్లర్ ప్రీమియర్ షో గలదు.

6వ సంయుక్త వారం

బాలాజి

రోజూ 3 ఆటలు

2-30 6-00, 9-30

లక్ష్మి-వరంగల్

అలంకార్

రోజూ 2 ఆటలు:

6-00, 9-30

శ్రీనివాస్-ఖమ్మం

విజయవంతమైన 21వ సంయుక్త వారం

ప్రభాత్-హైదరాబాద్

రోజూ: 3-00, 6-15, 9-30

అంజలి-సికింద్రాబాద్

రోజూ: 2-30, 6-00 9-30

శ్రీనివాస్-వరంగల్

వైవాహిక జీవితాన్ని ఆరోగ్య పదంగానూ సంతోష పదంగానూ గడుపుటకు మార్గదర్శకులు



శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సు స్పెషలిస్టును సంప్రదించండి 22సంవత్సరాల అనుభవం డా॥రాయ్ గవర్నమెంట్ డిప్లమా పరీక్షలు పరమాణు అలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతము చేసుకోవండి పరమాణు అలహీనతమందుల ద్వారా గాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును సంప్రదించువేళలు ఉ॥ 8-00 నుండి 1-00 గం॥సా॥ 4-00 నుండి రాత్రి 9-30వరకు

రాయ్ మెడికల్ హాల్ ESTD. 1950

(మొదటి అంతస్తు నియోన్ మేరిరోడ్ మనోహర్ టాకీసువద్ద

సికింద్రాబాద్ ఫోన్ 72184

యు.పి. లో కాంగ్రెసు ఉద్వాసనకు పట్నాయక్ కరుణానిధి యత్నాలు

ఉభయులూ ప్రతిపక్షాలతో చర్చలు జరుపనున్నట్టు రవిరాయ్ వెల్లడి

లక్నో, జూలై 10 పి.టి.ఐ

వచ్చే ఎన్నికలలో అధికారపక్ష కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి బి.కె.డి ప్రతిపక్ష కాంగ్రెస్, ముస్లిం మజ్లిస్ సి.పి.ఐ వంటి వివిధ ప్రతిపక్షాలతో చర్చలు జరుపడానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణానిధి, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ జూలై 18న ఇక్కడికి వస్తారు

ఉభయ నాయకులూ ఇక్కడ వారం రోజులపాటు ఉంటారని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ రవిరాయ్ నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెసు ఎన్నికలలో ఓడించడానికి ప్రతిపక్షాల ఐక్యసంఘటన ఏర్పాటులో లేక ఎన్నికల ఒడంబడిక కుదర్చడమో జరుగుగలదని శ్రీ రవిరాయ్ చెప్పారు.

మెదక్ సమితిలో పాఠశాల భవనాల నిర్మాణానికి 23 వేలు

సంగారెడ్డి, జూలై 10

మెదక్ పంచాయతీసమితిస్థాయి సంఘం సమావేశం, సమితి అధ్యక్షుడు శ్రీ కే. సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన జూలై 9న సంగారెడ్డిలో జరిగింది అదనపు తరగతి గదుల నిర్మాణం 29 పాఠశాల భవనాల నిర్వహణకు 28,000 రూపాయలు వినియోగించాలని సమావేశంలో పాల్గొన్నారు పాఠశాల ఫర్నిచరు మరమ్మతులకు 2,000 రూపాయలు కొత్త ఫర్నిచరు కొనుగోలుకు 5,000 రూపాయలు మంజూరు 10 గ్రామీణ రేడియో గ్రామీణులకు స్పేరిన. తపాల ఖర్చుల నిమిత్తం సీడి నిధుల నుండి 900 రూపాయలు మంజూరు చేశారు

దుబ్బాక సమితి బడ్జెటు ఆమోదం

దుబ్బాక, జూన్ 10

దుబ్బాక సమితి సర్వసభ్య సమావేశ యిటీవల జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ పి. గోపాలరావు సమావేశానికి అధ్యక్షత వహించారు 1972-73వ సంవత్సరం బడ్జెటు వార్షిక పరిపాలనా నివేదికను సమావేశంలో ఆమోదించారు.

ఉస్మాన్‌సాగర్‌లోని యాత్రికుల విశ్రాంతి గృహాలు

హైదరాబాద్ జూలై 10

ఉస్మాన్‌సాగర్‌లోని 'సాగర్ మహల్' యాత్రికుల విశ్రాంతి గృహాలను అద్దెకు తీసుకోవడానికి ఐక్యస్కౌట్ సాయంత్రాలాల ఎదురుగా లోని రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం అసిస్టెంట్ డైరెక్టరు వద్ద రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఉస్మాన్‌సాగర్‌లోని యాత్రిక విశ్రాంతి గృహాలను అద్దెకు తీసుకోదలచినవారు పైన పేర్కొన్న యాత్రిక సమాచార కేంద్రంలో నిర్ణీత అద్దె చెల్లించి రిజర్వేషన్ చేసుకోవచ్చు యాత్రిక సమాచార కేంద్రంవారు జారీచేసిన రిజర్వేషన్ స్లిప్పులు లేకుండా ఏవ్యక్తి యాత్రికవిశ్రాంతి గృహంలో ఉండడానికి వీలులేదు ఆదివారాలు యితర సెలవు రోజులతోసహా ప్రతి రోజూ ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు రిజర్వేషన్ కౌంటర్ పనిచేస్తుంది.

నటరత్న నందమూరి కల్చరల్ అసోసియేషన్ సమర్పించు

ప్రీమియర్ షో నేటి రాత్రి 9-30 గంటలకు

వెంకటేశ — చిత్రాణిలలో

ప్రముఖ తారల సమక్షంలో

పి. వి. ఎం వారి:

పుట్టినిల్లు - మెట్టినిల్లు

రేట్లు: రూ: 6.00, 5.00, 4-00

టిక్కెట్లు ఉదయం నుండి థియేటర్ వద్ద లభ్యమవును

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు 2-45 6-15. 9-30

గమనిక శాంతి హైదరాబాద్‌లో 13. 14 మరియు 15 తేదీలలో రోజూ 4 ఆటలు ఉదయం : 11 00 2-45 6-15 9-30

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ సమర్పించు

భక్త తుకారాం

ఆడియోటేపులు

దర్శకత్వం: వి.మధుసూదనరావు సంగీతం: సుబ్బరాయుడు నృత్యం: తాతినారాయణరావు

లక్ష్మీ విలాస్

శాంతి-ఎయిర్‌కూల్డు హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రాజరాజేశ్వరి వరంగల్ అంబే ఖమ్మం ప్రభాత్-నిజామాబాద్

అడ్వాన్స్ బుకింగ్:

శాంతి"లో రోజూ మ॥ 12-00 గంటల నుండి 3 గంటల వరకు మరియు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పెద్దతరగతికి కలదు

రాజేశ్వర్‌లో ఆటల సమయములో గలదు.

గమనిక రోజూ అన్ని ఆటలు కరెంటుతో నిమిత్తములేకుండా జనరేటరు సహాయముతో ప్రదర్శించబడును

భక్తులకు గమనిక: ఆషాఢశుద్ధ ఏకాదశి సందర్భమున "శాంతి" థియేటరులో నేడు పాండురంగవిఠల్‌కు "పూలంగి సేవ" జరుపబడును భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించగలరు.

లక్ష్మీ విలాస్

విజయవంతమైన 15వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-45 6-15 9-30

వెంకటేశ-ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్ సెలెక్టు-బొల్లారం

శ్రీనివాస-మిర్యాలగూడ రాజశ్రీ-జనగాం

మధ్యాహ్నమనిక ప్రతిరోజూ 3 ఆటలు కరెంటుతో నిమిత్తములేకుండా జనరేటరు సహాయముతో ప్రదర్శించబడును

గమనిక. ఈ చిత్రానికి కాంప్లిమెంటరీలు వెల్లజేయరు.

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల

ఆదివారం వరకు 4 ఆటలు 11 00 2 30 6 00 9-30 గం

AVM PRODUCTIONS

పుట్టినిల్లు మెట్టినిల్లు

ALLIED FILMS

తా: శోభన్‌బాబు, లక్ష్మి, కృష్ణ, చంద్రకళ, రాజబాబు, రమాప్రభ సావిత్రి, వాగయ్య

వెంకటేశ ఎయిర్‌కండిషన్డు, హైదరాబాదు | మీరా ఎయిర్‌కూల్డు, కైరతాబాదు | అప్సర లాల్‌దర్వాజ | చిత్రాణి సికింద్రాబాదు

రామా వరంగల్ | రాఘవ ఖమ్మం | పిక్చర్‌ప్యాలెస్ నిజామాబాద్ | హనుమాన్ మహబూబ్‌నగర్ | భాస్ కరీంనగర్

హెచ్చు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్ కలదు

వెంకటేశ: ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గంటవరకు సా॥ 4-00 నుండి 6-00 గంటలు మీరా, అప్సర, చిత్రాణి: ఆటల సమయములో

నేటి రాత్రి 9-30 గంటలకు వెంకటేశ మరియు చిత్రాణిలలో ప్రీమియర్ షోలు కలవు

—అలిడ్ ఫిల్మ్స్ రిలీజ్

"మా ఇలవేల్పు" నిర్మాతలు అందించిన మహత్తర తెలుగు చిత్రం

దీపక్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్ దర్గ-వరంగల్

శని ఆది 4 ఆటలు: 11.00 2-30, 6-00 9 30 శని, ఆది 3 ఆటలు: 11-00, 6-00. 9-30 12వ తేదీ అడ్వాన్స్‌బుకింగ్ పారంభం: దీపక్‌లో ఉదయం 11-00 నుండి 1-00 గంట వరకు

Printed by K. R. [illegible] B.A. for the Proprietor of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry